WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
Telangana
తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం 18 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 200
పేజీలు: 08 | వెల: రూ.2:00



## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్

**50 కోట్లు లాభం పొందినట్లు ఆరోపణ**

న్యూఢిల్లీ,జూలై17(సాక్ష్యం): కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో

మిగతా 2 లో..



## స్వచ్ఛ షహర్‌గా హైదరాబాద్ ఎంపిక

**కేంద్రమంత్రి నుంచి అవార్డు స్వీకరణ**

న్యూఢిల్లీ,జూలై17(సాక్ష్యం): తెలంగాణలోనే స్వచ్ఛ షహర్ గా హైదరాబాద్ ఎంపికయ్యింది. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ లోనీ విజ్ఞాన్ భవన్ లో గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పురపాలక పట్టణాభివృద్ధి కార్యదర్శి డా కె ఇలాంబరితి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లు స్వీకరించారు.

# వ్యూహంతో పని చేస్తున్నా

## గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో సాధించా

- కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషమే
- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా?
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా?
- పక్క రాష్ట్ర సీఎంతో చర్చలు జరపకుంటే ఎలా?
- తుమ్మడిహట్టికోసం మహా సీఎంతో మాట్లాడుతా
- కిషన్ రెడ్డి లేఖలుకాదు.. ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సీబీఐ పేరుతో బీజేపీ రాజకీయం చేస్తుంది
- తన సవాల్ కేసీఆర్‌కే తప్ప కేటీఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,జూలై17(సాక్ష్యం): కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియా తో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై

మిగతా 2 లో..

## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతివ్వండి

- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు
- రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సీఎం రేవంత్

న్యూఢిల్లీ,జూలై17(సాక్ష్యం): తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు

మిగతా 2 లో..

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్,జూలై17(సాక్ష్యం): పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు-చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని

మిగతా 3 లో..

## హెచ్‌సీఏ అక్రమాలపై ఈడీ ఫోకస్

**ఐదుగురిపై కేసులు నమోదు**

హైదరాబాద్,జూలై17(సాక్ష్యం): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరిగిన ఆర్థిక అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. ఈ కేసులో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, అధ్యక్షురాలు కవిత యాదవ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ల కింద నమోదైంది. గతంలో హెచ్‌సిఎకు సంబంధించి నమోదైన రెండు కేసులను కలిపి ఈడీ కొత్త కేసును రిజిస్టర్ చేసింది.

మిగతా 2 లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బండికి నోటీసులు

**ట్యాపింగ్‌పై వివరాలు ఇస్తా: బండి**



హైదరాబాద్,జూలై17(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు.

మిగతా 3 లో..

## బీఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

**నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్**

**సిట్ ముందు స్టేట్‌మెంట్ ఇచ్చిన తీన్మార్ మల్లన్న**

హైదరాబాద్,జూలై17(సాక్ష్యం): బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. విచారణ

మిగతా 3 లో..



## నటి రన్యారావుకు ఏడాది జైలు

**స్మగ్లింగ్ నివారణ బోర్డు కీలక ఉత్తర్వులు**

బెంగళూరు,జూలై17(సాక్ష్యం): అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయి సంచలనం సృష్టించిన కన్నడ నటి రన్యారావు కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది పాటు జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు- మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండూరు రాజు,

మిగతా 2 లో..

## ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా

**19నుంచి అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదల**

హైదరాబాద్,జూలై17(సాక్ష్యం): తెలంగాణ ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. ప్రైవేట్ కాలేజీల్లో 2025-26గానూ ఉన్నత విద్యామండలి ఈ షెడ్యూల్ విడుదల చేయగా.. జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు. ఎప్‌సెట్, సీసీబీ, జోసా షెడ్యూల్‌కు అనుగుణంగా దీనిని రూపొందించారు. అప్లికేషన్లతో

మిగతా 2 లో..

# ఆర్డినెన్స్ కరెక్టే


- బీసీ ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు
- ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన
- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బీఆర్ఎస్ వాళ్లు బీసీ ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం

**బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు.**



హైదరాబాద్,జూలై17(సాక్ష్యం): హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై

మిగతా 2 లో..



# సంపాదకీయం

## హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష!

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్ఛనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్ఛనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉ ఒడడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

# వ్యూహంతో పని చేస్తున్నా



మొదటిపేజీ తరువాయి..

సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి? హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు–న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్‌కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటీ రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉ న్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ– చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుం దన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే–టె–డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతివ్వండి

మొదటిపేజీ తరువాయి..

ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబులతో కలసి ఆయన కేంద్రమంత్రిని కలిసారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు–, దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు– హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు– పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దీంతోపాటు– కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు– చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు



అందించాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ – కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు–), కల్వకుర్తి – మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు–), డోర్నకల్ – గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు–), డోర్నకల్ – మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ.2,184 కోట్లు–) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు– ఐటీ– మంత్రి శ్రీధర్ బాబు, నీటిపారుదల మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామ సహాయం రఘురామరెడ్డి, సురేశ్ షెట్కార్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి వికాస్ రాజ్, డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా ఈ భేటీలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు దోహదపడతాయని సీఎం అభిప్రాయపడ్డారు.

## హెచ్‌సీఏ అక్రమాలపై ఈడీ ఫోకస్

మొదటిపేజీ తరువాయి..

బీసీసీఐ నుంచి వచ్చిన నిధులలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు– ఈడీ అనుమానిస్తోంది.
ఈ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై లోతైన దర్యాప్తు చేపట్టేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఈడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు తెలంగాణ సీఐడీ కస్టడీలో ఉన్నారు. సీఐడీ విచారణ పూర్తయిన వెంటనే ఈడీ వారిని తమ కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది. హెచ్‌సిఎలో జరిగిన ఆర్థిక అక్రమాలు, నకిలీ పత్రాల సృష్టి, ఐపీఎల్ టికెట్ల అక్రమ విక్రయాలు, ఆటగాళ్ల ఎంపికలో అవకతవకలు వంటి ఆరోపణలు ఈ కేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. జగన్‌మోహన్ రావు అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి నకిలీ పత్రాలను ఉపయోగించారని, శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌ను అక్రమంగా ఏర్పాటు– చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా ఈడీ ఈ కేసులో జోక్యం చేసుకుంది. సీఐడీ ఇప్పటికే నిందితులను ఆరు రోజుల కస్టడీలోకి తీసుకుని విచారణ జరుపుతోంది. ఈ విచారణలో రూ.170 కోట్ల ఆర్థిక కుంభకోణం, ఐపీఎల్ 2025 సీజన్‌లో టికెట్ బ్లాక్‌మెయిల్, నిధుల దుర్వినియోగం వంటి కీలక విషయాలు బయటపడ్డాయి. ఈడీ ఈ విషయాలను మరింత లోతుగా పరిశీలించి, నిధుల గురించి పూర్తి వివరాలను సేకరించేందుకు ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలను అందజేయాలని సీఐడీని కోరింది. 2019 నుంచి 2022 వరకు జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని సీఐడీ, ఈడీని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కోరింది. ఈ కేసులో ప్రముఖ రాజకీయ నాయకుల పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. ఈడీ ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తూ, నిందితుల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ దర్యాప్తు ఫలితాలు ఐఈఆలో దీర్ఘకాలంగా జరుగుతున్న అవినీతిని బయటపెట్టే అవకాశం ఉంది.

## ఆర్డినెన్స్ కరెక్టే

మొదటిపేజీ తరువాయి..

ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

## హెచ్‌సీఏ అక్రమాలపై ఈడీ ఫోకస్

మొదటిపేజీ తరువాయి..

బీసీసీఐ నుంచి వచ్చిన నిధులలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు– ఈడీ అనుమానిస్తోంది. ఈ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై లోతైన దర్యాప్తు చేపట్టేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఈడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు తెలంగాణ సీఐడీ కస్టడీలో ఉన్నారు. సీఐడీ విచారణ పూర్తయిన వెంటనే ఈడీ వారిని తమ కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది. హెచ్‌సిఎలో జరిగిన ఆర్థిక అక్రమాలు, నకిలీ పత్రాల సృష్టి, ఐపీఎల్ టికెట్ల అక్రమ విక్రయాలు, ఆటగాళ్ల ఎంపికలో అవకతవకలు వంటి ఆరోపణలు ఈ కేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. జగన్‌మోహన్ రావు అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి నకిలీ పత్రాలను ఉపయోగించారని, శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌ను అక్రమంగా ఏర్పాటు– చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా ఈడీ ఈ కేసులో జోక్యం చేసుకుంది. సీఐడీ ఇప్పటికే నిందితులను ఆరు రోజుల కస్టడీలోకి తీసుకుని విచారణ జరుపుతోంది. ఈ విచారణలో రూ.170 కోట్ల ఆర్థిక కుంభకోణం, ఐపీఎల్ 2025 సీజన్‌లో టికెట్ బ్లాక్‌మెయిల్, నిధుల దుర్వినియోగం వంటి కీలక విషయాలు బయటపడ్డాయి. ఈడీ ఈ విషయాలను మరింత లోతుగా పరిశీలించి, నిధుల గురించి పూర్తి వివరాలను సేకరించేందుకు ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలను అందజేయాలని సీఐడీని కోరింది. 2019 నుంచి 2022 వరకు జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని సీఐడీ, ఈడీని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కోరింది. ఈ కేసులో ప్రముఖ రాజకీయ నాయకుల పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. ఈడీ ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తూ, నిందితుల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ దర్యాప్తు ఫలితాలు ఐఈఆలో దీర్ఘకాలంగా జరుగుతున్న అవినీతిని బయటపెట్టే అవకాశం ఉంది.



## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్

మొదటిపేజీ తరువాయి..

ఛార్జ్‌షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు.అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వరద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హుడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు. 2012లో అశోక్ ఖేమ్కా అనే అధికారి ఆ ల్యాండ్ ముటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది.ఈ క్రమంలో రాబర్ట్ వాద్రాపై షికోపుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయన్ను పలుమార్లు దర్యాప్తు సంస్థ విచారణకు పిలిపించి.. ప్రశ్నించింది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో వాద్రా పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. ఆయనతోపాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును దీనిలో ప్రస్తావించారు. దీనిలో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి. మరోవైపు వాద్రా కుటుంబం మాత్రం మొదటి నుంచి ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేస్తూ వచ్చింది. కేసును ధైర్యంగా ఎదుర్కొంటానని ఒక సందర్భంలో రాబర్ట్ వాద్రా స్వయంగా వెల్లడించారు. తాను గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారన్నారు. అదే తాను భాజపాలో చేరి ఉ ంటే పరిస్థితి మరోలా ఉండేదని నాడు పేర్కొన్నారు.

## నటి రన్యారావుకు ఏడాది జైలు

మొదటిపేజీ తరువాయి..

సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు– జైల్లోనే ఉండాల్సిఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది. దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ మార్చి తొలి వారంలో రన్యారావు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆమె నుంచి 14.3 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేసి రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఇక, అక్రమంగా బంగారం తరలించడంలో రన్యారావు సహచరులైన తరుణ్ కొండూరు రాజు, సాహిల్ జైన్‌లు కీలక పాత్ర పోషించినట్లు– దర్యాప్తులో వెల్లడైంది. దీంతో వారిని కూడా అధికారులు అరెస్టు చేశారు.



## ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా

మొదటిపేజీ తరువాయి..

పాటు ఇతర వివరాల కోసం అధికార వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఉన్నత విద్యామండలి సూచించింది. దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా కళాశాలలో సమర్పించవచ్చు. అభ్యర్థులు కళాశాల మేనేజ్‌మెంట్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ లేదా పేమెంట్ గేట్‌వే ద్వారా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ కళాశాలలకు దరఖాస్తు చేయాలనుకుంటే, ప్రతి కళాశాలకు ప్రత్యేకంగా దరఖాస్తు, రుసుము చెల్లించాలి. అర్హత పరీక్షలో 50శాతం మార్కులు లేదా 10 పాయింట్ల స్కేల్‌పై 5 ఈఏఆ సాధించిన కఒ లేదా కఒ స్పాన్సర్డ్ అభ్యర్థులను భర్తీ చేయవచ్చు. వీరికి సీట్లలో 15శాతం వరకు అవకాశం కల్పించారు. ఎన్ఆర్ఐ కోటాలో ఖాళీగా ఉన్న సీట్లను నిట్ మెయిన్స్ ఆల్ ఇండియా ర్యాంక్ పొందిన అభ్యర్థులతో భర్తీ చేయాలి. వీరు అర్హత పరీక్షలో 45శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలి. పైన పేర్కొన్న కేటగిరీల తర్వాత మిగిలిన సీట్లను అర్హత సాధించిన అభ్యర్థులతో మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. ఇంకా సీట్లు– ఖాళీగా ఉంటే, అర్హత పరీక్షలో 45శాతం రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు 40శాతం మార్కులు సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలి.

# కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ: ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ,జూలై17(సాక్ష్యం): భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర–రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ– గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్ లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జామంథన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ– శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ



సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరఫున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్ లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ–అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ–నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉ పయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు– చేయాలని అభిప్రాయపడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పు–పశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టు–బడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.

## బీఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

మొదటిపేజీ తరువాయి..

అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో మా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజల అభిష్టానికి మద్దతుగా పోరాడుతున్నాననే నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసుకోవడానికి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్‌కి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బండికి నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కాగా.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. గాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి నోటీ–సులు వచ్చాయి. నాతో పాటు– నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తానని బండి సంజయ్ అన్నారు.

## ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

### పసలేని వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు
### అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ రావాలి
### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ

హైదరాబాద్,జూలై17(సాక్ష్యం): హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని



మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

## నిమిష కేసు సున్నితాంశం

### ప్రభుత్వం చేయగలిగిన ప్రయత్నం చేస్తోంది
### విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్

న్యూఢిల్లీ,జూలై17(సాక్ష్యం): యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది. విషయంలో భారత్ చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేస్తోందని, ఆమెను రక్షించే అవకాశాలను పరిశీలిస్తున్నామని, అయితే ఇది సున్నితమైన అంశమని తాజాగా విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందించారు. ఈ కేసులో అన్ని రకాలుగా సాధ్యమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఆమె కుటుంబం కోసం ఒక న్యాయవాదిని నియమించాం. కేసు పురోగతి వంటి వివరాలు తెలుసుకునేందుకు దౌత్యపరంగా సహకరిస్తున్నాం. అలాగే ఈ సమస్యను పరిష్కారం చూపేలా స్థానిక అధికారులు, కుటుంబ సభ్యులతో తరచూ సంప్రదింపులు చేస్తున్నాం అని జైశ్వాల్ వెల్లడించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా ఇటీవల మరణశిక్ష వాయిదాపడిన అంశాన్ని ప్రస్తావించారు. ఇక కేసు విషయమై కొన్ని మిత్రదేశాలతో టచ్‌లో ఉన్నామని చెప్పారు. యెమెన్ జాతీయుడి హత్యకేసులో నిమిషకు మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. అది జులై 16న అమలు కావాల్సిఉండగా.. భారత ప్రభుత్వ



ప్రయత్నాలతో తాత్కాలికంగా వాయిదా పడింది. నిమిష, బాధిత కుటుంబాలు పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేందుకు మరింత సమయం ఇవ్వాలని గత కొన్ని రోజులుగా యెమెన్ ప్రభుత్వాన్ని భారత్ కోరుతోంది. ఈ విషయంలో స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతరం జరిపిన సంప్రదింపులు ఫలించాయని ఇటీవల మన ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే.. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. ఈ క్షమాధనాన్ని తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరుపుతున్నారు. మరోపక్క.. మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం మాత్రం ఆమెకు శిక్ష పడాల్సిందేనని పట్టు–బడుతోంది. మధ్యవర్తిత్వం, సయోధ్య కోసం ప్రస్తుతం జరుగుతోన్న ప్రయత్నాలు కొత్తవేమీ కావు. మాకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. డబ్బుతో మనిషి ప్రాణానికి వెలకట్టలేం. మాకు న్యాయం దక్కాల్సిందేననని అర్థం వచ్చేలా పోస్టులో మెహది సోదరుడు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది.


సుల్తాన్‌బజార్ బ్రాంచ్
అడ్రస్: 4-3-161, గ్రౌండ్ ఫ్లోర్, హనుమాన్ టెక్డీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001
Bank of India
Relationship beyond banking

Ref. No.SBZR/SARFAESI/2025-26/7511-160 Date: 12/06/2025
By Registered Post A/D
Annexure A

To, గుజ్జుల్ల పుల్లయ్య S/o మహానంది హెచ్ నెం 7-1-304 హట్స్ సివిల్ సప్లయిస్ దాసరంబస్తి బాలయ్య నగర్ బికె గూడ ఎస్ఆర్ నగర్ బల్కంపేట్ హైదరాబాద్-500038 మొ.: 9666561070.
గుజ్జల్ల పుల్లయ్య S/o మహానంది హెచ్.నెం 7/1240 మారుతీ నగర్ గూటి, అనంతపురం ఆంధ్ర ప్రదేశ్-515401 మొ.: 9666561070.
అలాగే గుజ్జల్ల పుల్లయ్య S/o మహానంది ప్లాట్ నెం 232/C మునిసిపల్ H.no 7-1-277/103 బికె గూడ ఎస్ఆర్ నగర్ బల్కంపేట్ హైదరాబాద్-500038 మొ.: 9666561070.
గుజ్జల్ల రామాంజనేయులు S/o జి పుల్లయ్య హెచ్ నెం 7-1-304 హట్స్ సివిల్ సప్లయిస్ దాసరంబస్తి బాలయ్య నగర్ బికె గూడ ఎస్ఆర్ నగర్ బల్కంపేట్ హైదరాబాద్-500038 మొ.: 9666561070.
గుజ్జల్ల రామాంజనేయులు S/o జి పుల్లయ్య H.No. 7/1240 మారుతీ నగర్ గూటి, అనంతపురం 4 ఆంధ్రప్రదేశ్- మొ.: 9666561070.
గుజ్జల్ల రామాంజనేయులు S/o జి పుల్లయ్య ప్లాట్ నెం 232/సి మున్సిపల్ H.No. 7-1-277/103 బి కె గూడ ఎస్ఆర్ నగర్ బల్కంపేట్ హైదరాబాద్-500038 మొ: 9666561070
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 U/S 13(2) నోటీసు
మీరు చేసిన అభ్యర్థన మేరకు, ఈ నోటీసు తేదీ నాటికి బ్యాంకు మీకు రూ.70,00,000/- (రూపాయలు డెబ్బై లక్షలు) గృహ రుణం మరియు దాని కింద ఉన్న బకాయిల మొత్తాన్ని కలిపి వివిధ క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేసింది: -

| క్ర.సం. | ఫెసిలిటీ రకం | మంజూరు చేయబడిన పరిమితి | చెల్లించాల్సిన బకాయిలు |
|---|---|---|---|
| 1 | Home Loan - 860775110000160 | Rs.70,00,000/- | Rs. 59,54,108 /- + Interest @ 9.10 % p.a. W.e.f. 05.05.2025 on monthly rests |

2. బ్యాంకు మంజూరు చేసిన పైన పేర్కొన్న గృహ రుణం కింది ఆస్తులు/సెక్యూరిటీల ద్వారా సురక్షితం చేయబడింది (బ్యాంకుకు వసూలు చేయబడిన ఆస్తులు/ఆస్తుల వివరాలు):-
హైదరాబాద్-తెలంగాణ రాష్ట్రంలోని సంజీవ రెడ్డి నగర్‌లో ఉన్న GHMC PTIN నం. 1100715919, శ్రీ గుజ్జల పుల్లయ్య పేరు మీద 232/C, మున్సిపల్ నం.7-1-277/103, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుతో కూడిన ఆస్తి, 125.00 చదరపు గజాలు లేదా 104.51 చదరపు మీటర్ల విస్తీర్ణంలో EQM మరియు సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నంబర్.233/C; దక్షిణం: ఇంటి నంబర్.231/C; తూర్పు: రోడ్డు; పడమర: ఇంటి నంబర్.239/C;
3. మీరు చెప్పిన క్రెడిట్ సదుపాయాల కింద బ్యాంకుకు మీ బకాయిలను తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం 03.06.2025 నుండి అమలులోకి వచ్చే విధంగా మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించాము.
4. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద మేము మీకు నోటీసు ఇస్తున్నాము మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు రూ. 59,54,108 /- + వడ్డీ @ 9.10% 05.05.2025 నుండి నెలవారీ వ్యయాలు బ్యాంకుకు చెల్లించడం ద్వారా మీ బాధ్యతలను పూర్తిగా తీర్చుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాము. లేని పక్షంలో, పైన పేర్కొన్న సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని తీసుకొనే చర్యలకు ఖర్చులకు, మీరు పూర్తిగా బాధ్యత వహించాల్సి [illegible]
[illegible]
మేము మా హక్కును కలిగి ఉన్నాము.
8. పైన పేర్కొన్న చట్టంలోని సబ్-సెక్షన్ (13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్రా బదిలీ చేయకుండా లేదా ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ సృష్టించకుండా మీరు నిరోధించబడ్డారని దయచేసి గమనించండి.
9. కింద సంతకందారు ఈ నోటీసు జారీ చేయడానికి మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 కింద అధికారాలను వినియోగించడానికి బ్యాంకు యొక్క అధీకృత అధికారి.
10. బ్యాంకుకు లభించే ఏ ఇతర హక్కు లేదా పరిష్కారానికి భంగం కలగకుండా ఈ నోటీసు మీకు సంబంధించిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.
మీ విధేయులు
ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 12.06.2025


# పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷–లాంట్లు–, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ–, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉ పయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు–గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు

### క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా
### సీఎం రేవంత్‌కు కేటీఆర్ ఘాటు హెచ్చరిక

హైదరాబాద్,జూలై17(సాక్ష్యం):
తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు.సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు– ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు– హరీశ్ చెప్పారు.

## హెచ్‌సీఏలో అక్రమాల వెనుక కేటీఆర్, కవిత

### తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ

హైదరాబాద్,జూలై17(సాక్ష్యం):
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో తలదూర్చడంతో అధికారులు ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్‌లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు– హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

హైదరాబాద్,జూలై17(సాక్ష్యం):
రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన, సునీత లక్ష్మారెడ్డి పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే మా కేటీఆర్‌కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టు–కో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు, కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటు–న్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటు–న్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీ–ఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించు లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్‌ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు– రేవంత్ రెడ్డికే ఉన్నది, మా కేటీఆర్‌కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటు–న్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు. మా పైన ఇంటిలిజెన్స్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి నిఘా పెడుతున్నాడు, మాకేం కాదు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను రోజూ ట్యాప్ చేస్తున్నాడు. మా వెనుక ఇంటలిజెన్స్ వాళ్ళను పెట్టి ఎక్కడ అంటే అక్కడ తిప్పుతున్నారు. మా చుట్టూ నిఘా పెట్టారు. మా అందరి ఫోన్స్ ట్యాప్ అవుతున్నవి. విలేకరుల ఫోన్ ట్యాప్ చేస్తున్నారా. నా తో విలేకరులు మాట్లాడేది ఎలా తెలుస్తుందని అన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
Union Bank of India
A Government of India Undertaking

బహిరంగ ప్రకటన- డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 8045 ఆఫ్ 2001 మరియు 8046 ఆఫ్ 2001తో తేదీ 03-10-2001తో నమోదు చేయబడిన దాని యజమాని శ్రీ వేములపల్లి సాంబశివరావు బ్యాంకులో డిపాజిట్ చేసిన కింది ఆస్తికి సంబంధించి పోగొట్టుకోవడం జరిగిందని, కనుగొనబడటం లేదని, ఏదైనా వ్యక్తి లేదా వ్యక్తులు దానిని కనుగొన్నట్లయితే, పేర్కొన్న సేల్ డీడ్ మరియు నిర్మాణ ఒప్పందం యొక్క స్వాధీనంలో / కస్టడీలో ఉంటే, దయచేసి దానిని దిగువ సంతకందారుకు తిరిగి ఇవ్వవచ్చు. అదేవిధంగా, పేర్కొన్న ఆస్తిపై లేదా దానిలో ఏదైనా భాగంలో ఏదైనా హక్కు, టైటిల్ లేదా ఆసక్తిని కలిగి ఉన్న లేదా కలిగి ఉన్న ఎవరైనా లేదా వ్యక్తులు, ఈ తేదీ నుండి 15 రోజులలోపు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సదాశివనగర్ - కామారెడ్డి 503145 వద్ద లిఖితపూర్వకంగా దిగువ సంతకందారుకు తెలియజేయవచ్చు, లేకుంటే, అటువంటి క్లెయిమ్ ఏదైనా ఉంటే, రద్దు చేయబడినట్లుగా పరిగణించబడుతుంది.

ఆస్తి షెడ్యూల్
షెడ్యూల్ - A
గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, చంద్రమౌళి నగర్, 7వ లైన్, 2వ క్రాస్ రోడ్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని డి. నెం. 6, Ac. 11.50 సెంట్లు, దీనిలో 1503.32 చదరపు గజాల విస్తీర్ణంలో మున్సిపల్ డోర్ నంబర్ 4-4-153 తో ఖాళీ స్థలం సరిహద్దు: తూర్పు: శ్రీ. రామదాసుకు చెందిన ఆస్తి, దక్షిణం: శ్రీ. ఎన్. సాంబశివరావుకు చెందిన ఆస్తి, పశ్చిమం: శ్రీ. ఎన్. శ్రీరాములుకు చెందిన ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఈ సరిహద్దుల్లో 50 చదరపు గజాల అవిభక్త వాటా.
షెడ్యూల్ B
ఒక ఫ్లాట్ నెం.16, ఉత్తరం వైపు, నైరుతిలో కమలేష్ ఎన్‌క్లేవ్ యొక్క మూడవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1000 చదరపు అడుగుల విస్తీర్ణం (బాల్కనీలు మరియు సాధారణ ప్రాంతాలు లేకుండా) ప్రతిపాదిత నిర్మాణంలో కేటాయించ బడింది సరిహద్దు :-తూర్పు: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.17 మధ్య ఓపెన్ టు స్కై, దక్షిణం: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, పశ్చిమం: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, ఉత్తరం: ఓపెన్ టు స్కై, మరియు సాధారణ కారిడార్.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
సదాశివనగర్ బ్రాంచ్



ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)
రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నం. 177, కలీనా, సి.ఎస్.టి రోడ్డు, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయి – 400 098.
సిఐఎన్ నం: L67120MH2008PLC181833
బ్రాంచ్ ఆఫీస్: హైదరాబాద్
L&T Finance

స్వాధీన నోటీసు
[నిబంధన-8 (1)]
దీనిలో ఈ కింద సంతకం చేసిన వ్యక్తి ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద, మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (అమలు) నిబంధనలు, 2002తో కలిపి చదవవలసిన (నిబంధన 3)తో పాటు సదరు చట్టంలోని సెక్షన్ 13 (2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, ఈ కింద జతచేసిన డిమాండు నోటీసులో పేర్కొన్న సొమ్మును డిమాండ్ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు, సదరు నోటీసు తేదీ నుంచి వాస్తవంగా తిరిగి చెల్లించే తేదీ వరకు అయ్యే తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో పాటు తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీతను/సహ-రుణగ్రహీతలను మరియు గ్యారంటార్లను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు. ఈ మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లు విఫలమైనందున, సదరు నిబంధనల్లోని నిబంధన 8తో కలిపి చదవవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ నోటీసులో ఈ కింద పేర్కొన్న ఆస్తిని ఈ కింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ ఈ ప్రకటన జారీచేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు, లభిస్తున్న సమయానికి సంబంధించి, సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13 ఉప-సెక్షన్ (8)లోని నిబంధనలను చదవవలసిందిగా రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ గ్యారంటార్లను కోరుతున్నాము.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల పేరు | తనఖాపెట్టిన ఆస్తుల వర్ణన | డిమాండు నోటీసు తేదీ | డిమాండు నోటీసు చెల్లించవలసిన మొత్తం (₹) | స్వాధీనం చేసుకున్న తేదీ మరియు రకం |
|---|---|---|---|---|---|
| H013702 20921020 651, H013702 50921081 706, H013702 20921020 651L | 1. శ్రీ పేరిచర్ల రామకృష్ణరాజు (ఋణగ్రహీత) ప్లాట్ నం. 194, జయప్రకాష్ నారాయణ్ నగర్, మియాపూర్, శేరిలింగంపల్లి హైదరాబాద్, తెలంగాణ 500049 ఇక్కడ కూడా ఉన్నది ఫ్లాట్‌నం. 102, మొదటి అంతస్తు, ప్లాట్ నం.లు 182, 183 మరియు 184 , సర్వే నంబరు 188లో, వివేకానంద హైట్స్, మదీనాగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ 500049. 2. మాధవి పేరిచర్ల (సహ-ఋణగ్రహీత) ప్లాట్ నం. 194, జయప్రకాష్ నారాయణ్ నగర్, మియాపూర్, శేరిలింగంపల్లి హైదరాబాద్, తెలంగాణ 500049 ఇక్కడ కూడా ఉన్నది ఫ్లాట్‌నం. 102, మొదటి అంతస్తు, ప్లాట్ నం.లు 182, 183 మరియు 184 , సర్వే నంబరు 188లో, వివేకానంద హైట్స్, మదీనాగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ 500049. | షెడ్యూలు-1 మొదటి అంతస్తు లోని ఫ్లాట్ నం. 102, దీని నిర్మాణ స్థలం 1145 చ.అ. (అందరూవాడే ప్రదేశం మరియు కారు పార్కింగ్‌తో హా), దీనితోపాటు అవిభజిత వాటా భూమి విస్తీర్ణం 50.50 చ.గజాలలో (600 చ.గజాలలో), ప్లాట్ నం.లు 182, 183 మరియు 184, సర్వే నంబరు 188లో, వివేకానంద హైట్స్, మదీనాగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండల్, జిహెచ్ఎమ్‌సి శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ వద్ద ఉన్న సంపూర్ణ భూమి , దీని సరిహద్దులు: భూమి సరిహద్దులు: తూర్పు – 30-0 వెడల్పున్న రోడ్డు; పశ్చిమం – ప్లాటు నంబర్లు 171, 172 మరియు 173; ఉత్తరం – ప్లాటు నం. 181; దక్షిణం – ప్లాటు నం. 185. ఫ్లాటు సరిహద్దులు: తూర్పు – ఖాళీగా ఆకాశం వైపు; పశ్చిమం – ఖాళీగా ఆకాశం వైపు; ఉత్తరం – ఖాళీగా ఆకాశం వైపు; దక్షిణం – కారిడార్ మరియు మెట్లు | 08.04.2025 | రూ. 24,08,449.02 / (రూపాయలు ఇరవై నాలుగు లక్షలు ఎనిమిది వేలు, నాలుగు వందల నలభై తొమ్మిది మరియు పైసలు రెండు మాత్రమే) 02-04-2025 తేదీ నాటిది | 14.07.2025 నాడు లాంఛనంగా స్వాధీనం చేసుకోబడినది |

[illegible]
తేది: 18.07.2025
స్థలం: హైదరాబాద్
సంతకం/-
అధీకృత అధికారి
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

సాక్ష్యం



## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు ఎలాంటి ఆరోపణలకు తావివ్వకూడదు: కలెక్టర్ ఇలా త్రిపాఠి

### లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

నల్లగొండ జులై 17(సాక్ష్యం)

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అధికారులు ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా చూసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం నాడు దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి మండల అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై



సమీక్ష నిర్వహించారు.అనంతరము మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధన మేరకు వివిధ స్థాయిలో చెల్లింపులు చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు నిబంధనలకు లోబడి నిర్మించుకున్న వారికే మాత్రమే బిల్లులు సకాలంలో చెల్లింపు జరుగుతుందని ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,మండల ప్రత్యేక అధికారి డిసిఓ పత్యా నాయక్,తహసిల్దార్ జవహర లాల్, ఎంపీడీవో,గృహ నిర్మాణ ఏఏలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బొడిగ సైదులు, ఎండి అక్బర్

### సిపిఐ జిల్లా కమిటీలో చిట్యాల నాయకులకు చోటు

చిట్యాల జులై 17(సాక్ష్యం):






దేవరకొండలో జరిగిన సిపిఐ 23వ జిల్లా మహాసభలలో చిట్యాల మండలానికి చెందిన ముగ్గురు నాయకులకు జిల్లా కమిటీలో చోటు లభించింది మండలంలోని గుండ్రంపల్లి గ్రామానికి చెందిన పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగ సైదులు,చిట్యాల మండల కార్యదర్శి ఎండి అక్బర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే గుండ్రంపల్లి గ్రామానికి చెందిన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ చిట్యాల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నేతృత్వంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు మండలం లో పార్టీ బలోపేత కోసం కృషి చేస్తామని అన్నారు.మా ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

చిట్యాల జూలై 17(సాక్ష్యం):

చిట్యాల పట్టణంలో గ్రీన్ గ్రో ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గురువారం నాడు గోరింటాకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులు కలిసి చేతికి ప్రకృతి




సిద్ధంగా వచ్చిన గోరింటాకు అలంకరించుకొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు గోరింటాకు విశిష్టత విద్యార్థులకు తెలియజేస్తూ ముఖ్యంగా ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల వర్షాకాలంలో వచ్చే వ్యాధులను గోరింటాకు ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చని ఆయుర్వేద శాస్త్రంలో గోరింటాకు ఎంతో విశిష్టత ఉందని దీనివల్ల మానవ శరీరంలో ఉన్నటువంటి వేడిని అనారోగ్య సమస్యలు, రక్త ప్రసరణ వంటి వాటికి ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలోని జాబ్ మేళాకు విశేష స్పందన

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ప్లేస్మెంట్ సెల్, టి.ఎస్.కె.సి







మరియు ఎన్.ఎస్.ఎస్. విభాగాల ఆధ్వర్యంలో వివిధ కంపెనీల సహకారంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. తారా కళాశాలలో నేడు జరిగిన మెగా జాబ్ మేళాలో ఎం .ఎస్ .ఎన్. కంపెనీబీ హెచ్.ఆర్. స్క్వేర్ కంపెనీబీ విద్యాంత్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ,హానర్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైటెక్ విస్తా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లిప్ కార్ట్ ,శ్రీరామ్ చిట్స్ వంటి పదికి పైగా కంపెనీలు పాల్గొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందుటకు సంగారెడ్డి జిల్లా నుండే కాకుండా ,ఇతర జిల్లాల నుండి 250కి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు. అందులో వివిధ కంపెనీలలో 99 మంది అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు లభించినాయని ప్రిన్సిపల్ తెలిపినారు. తమ కళాశాలలో తామ కళాశాల విద్యార్థులకే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రత్న ప్రభాకర్ తెలిపినారు.
ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల డాక్టర్ జగదీశ్వర్ ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రత్న ప్రభాకర్ డీఎస్కేసి కన్వీనర్ డాక్టర్ సుచిత్ర సింగ్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్ ,డాక్టర్ వాణి వివిధ కంపెనీలకు చెందిన అధికారులు ,హెచ్.ఆర్ మేనేజర్లు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పేరిట కల్లును నిషేధించే కుట్ర

**హైదరాబాద్ జులై17 (సాక్ష్యం న్యూస్ ) :**
లిక్కర్ లాభిలో పడి పాలకులు కల్తీ పేరిట కల్లును నిషేధించే కుట్రలు చేస్తున్నారని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్



అన్నారు. హైదరాబాద్ నాగోల్ లోని మోకుదెబ్బ రాష్ట్ర కార్యాలయంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ అధ్యతన జరిగింది. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్ట్ న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్ లు పాల్గొని ప్రసంగించారు.
ఈసందర్భంగా మోకుదెబ్బ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో ఇటీవల కల్తీ కల్లు తాగి మరణించిన నిరుపేద ప్రజలకు మా మోకుదెబ్బ, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేశారు.
ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం బాధాకరం అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులు ఐన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎక్కడో ఒక్కదగ్గర జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా కల్లు దుకాణాలపై కల్తీ పేరిట దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతూ గీత కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గౌడ కులస్తులను రాజకీయంగా అణిచివేయాలంటే ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే కుట్రలో భాగమే కల్లును కల్తీ పేరిట లేకుండా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కల్తీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా దాడులు వెంటనే అరికట్టి కల్లును మత్తు పానియాల జాబితానుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఎక్స్ గ్రేషియాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కల్తీ పేరిట దాడులు ఆపకుంటే రాష్ట్ర వ్యాప్తంగా గౌడులంతా ఏకమై ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగొని రవీందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రాజేందర్ గౌడ్ లతో పాటు తెలంగాణ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి డిమాండ్

మిర్యాలగూడ,
జూలై 17(సాక్ష్యం న్యూస్):
వానకాలం సీజన్ ముంచు కొచ్చిందని సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు




వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే దుక్కిలు దున్ని,నారుమల్లు వేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్లయితే ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేసుకుంటారని తెలిపారు.
ప్రభుత్వం తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని షెడ్యూలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి అందుబాటులో ఉంచాలని సూచించారు. పంటలు సాగు చేసుకున్నందుకు అవసరమైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం చాలా గొప్పది: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ,
జూలై 17(సాక్ష్యం న్యూస్):
ప్రపంచ రాజ్యాంగల లో అత్యంత గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగమని మిర్యాలగూడ శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం తెలుగు పుస్తక ప్రతిని అందజేసిన సందర్భంగా మాట్లడతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తుయని చెప్పారు.రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు ఇప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా వున్నదని చెప్పారు.రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రతి ఒక్కరూ చదవి అవగాహన



చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు సిద్దు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి శంకర్ రెడ్డి,దాస్య నాయక్, బాలోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 18:

ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజారాం నగర్ కాలనీలో వివాహిత మహిళ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఇన్చార్జ్ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వివరాలలోకెళితే రాజారాం నగర్ కాలోని లో నివాసముంటున్న నీరుగంటి శశికళ (40)భర్త పేరు ధర్మరాజు కులం పూసల వృత్తి బట్టల వ్యాపారం చేస్తూ నివసిస్తున్నారు. కాగా బుధవారం తాను నివసిస్తున్న ఇంటిలోనే చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఆయన తెలిపారు. మృతురాలి కుమారుడు యోగేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు పరంగా ఇదే కాలనీలో నివాసముంటున్న



గంధం శ్రీనివాస్ కులం బుడగ జంగం, అను వారి దగ్గర 15000 రూపాయలు డబ్బులు వడ్డీకి తీసుకోగా ఇప్పటికీ 36000 వడ్డీ కట్టిన గాని ఇంకా అసలు కట్టమని వేధించగా, డబ్బులు కట్టకపోతే చనిపోండ్రని శ్రీనివాస్ బెదిరించగా, అత నుపెట్టే బాధలు భరించలేక ఉరి వేసుకొనిఆత్మహత్య చేసుకున్న ట్లు తన కుమారుడు యోగేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంధం శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి పరిశోధన చేస్తున్నట్లు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా వడ్డీ వ్యాపారస్తులు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, వడ్డీ వ్యాపారులకు భయపడి విలువైన ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నంగి దేవేందర్ పై దాడి చేయడం దారుణం

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)

గల్ఫ్ కార్మికుల ఉద్యమ నాయకుడు ఎన్ ఆర్ ఐ అడ్వైజరి కమిటీ మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి పై బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మరియు అతని అనుచరులు దాడి చేయడం



అనేది చాలా దారుణమైన విషయం అని మాజీ నిజామాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న బాల్కొండ నియోజకవర్గంలో 18 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేసియా వచ్చింది అని చెప్పి వేల్పూరు గ్రామంలో చౌరస్తా దగ్గర మృతుల గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులను తీసుకొని వస్తాము మీరు రావలసిందిగా సవాల్ విసురుతున్నాను అని ప్రశాంత్ రెడ్డి కి చెప్పడంతో వారి అనుచరుల తోటి గుంపుగా ఇష్టం వచ్చిన రీతిలో దాడి చేయించడం అసభ్య పదజాలంతో దూషించడం అనేది చాలా దారుణమైన విషయం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఇలాంటి దాడులు చేయడం మానుకోవాలని, దాడి చేసిన వారిని గుర్తించి వారందరిపై ఖచ్చితంగా చట్టపరంగా శిక్షించాలని ఉన్నతాధికారులను కోరడమైనది.

## గూడూరు గురుపీఠంలో ప్రత్యేక పూజలు.!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి





గురు దీవెనలు ఆశీస్సులు పొందారు. గురు పీఠమునకు వచ్చిన గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, శివంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాజీపేట పద్మ వెంకటేశ్వర్, మరియు పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ ఇండియా నేషనల్ చైర్మన్ గా మురారి స్మిత

సికింద్రాబాద్, సాక్ష్యం జులై 17:

జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్స్ వెల్ఫేర్ ఉమెన్స్ వింగ్ నేషనల్ చైర్మన్ గా తార్నాక కు చెందిన మురారి స్మిత గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం ఏసీపీ జైపాల్ రెడ్డిని ఆమె గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మురారి స్మిత మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై తాను నిరంతరం పోరాడుతానని హామినిచ్చారు. 2025 నుంచి 2037 వరకు తాను ఈ పదవిలో ఉంటానని చెప్పారు.



## గీత కార్మిక సాంస్కృతిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

చిట్యాల జులై 17(సాక్ష్యం):
సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం నూతన కమిటీని నల్గొండ జిల్లా సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో పూర్తి కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా అంతటి సదానందం గౌడ్,కోశాధికారిగా గంగాపురం సాయి శశాంక్ గౌడ్, కార్యదర్శిగా




బొడిగ విజయ్ కుమార్, ఉపాధ్యక్షురాలుగా సముద్రాల మమత,అనంతుల నరసింహ గౌడ్, ప్రచార కార్యదర్శిగా కోయగుర హేమలత గౌడ్,సంయుక్త కార్యదర్శిలుగా బూరుగు గోపికృష్ణ,గోపగోని అశోక్ గౌడ్, అనంతుల సైదులు గౌడ్,కొప్పు లింగయ్య,గుండు బుచ్చయ్య, సురుగు కవిత,పలువురుని ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షురాలు వంగాల సుమలత గౌడ్,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న మహిళా విభాగ అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్ మహిళా విభాగం కార్యదర్శి అనంతరం గుండ్రంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బోడిగే అంజయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి బొడిగే రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం..

చిట్యాల జులై 17(సాక్ష్యం):




డీఈసీ కంపెనీలో కూలి పని చేస్తున్న నీలు బన్సాల్ (18) యువతీ ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిన సంఘటన ఏపూర్ గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం చిట్యాల మండలం ఏపూర్ గ్రామ పరిధిలో ఉన్న డిఇసి కంపెనీలో కూలి పని నిమిత్తం ఇక్కడికి వచ్చిన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కైలాస్ బన్సల్ తన భార్య పిల్లలతో గత నెల రోజుల క్రితం వచ్చి కంపెనీకి సంబంధించిన రూమ్ లో ఉంటూ పనులకు వెళ్లేవారు ఆదివారము సెలవు రోజు కాబట్టి మధ్యాహ్నం యువతీ తండ్రి తల్లి నిద్రలో ఉండగా కూతురు ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తెలిపారు యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మామిడి రవికుమార్ తెలిపారు.

## జిల్లా వారి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య

కోదాడ, జులై 17 (సాక్ష్యం ):
మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్



మండల నాయకులు జిల్లా జయరాజు -ఝాన్సీ రాణి దంపతుల కుమార్తె అశ్రీత, కుమారుడు శ్రీ రామ్ రక్షిత్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం గురువారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి,మండల నాయకులు దొంతగాని అప్పారావు, జిల్లా బోసుబాబు,రామకృష్ణ పాల్గొన్నారు.


## గోధుమల రాజు గంగపుత్రను సత్కరించిన రాజేష్ ఖన్నా గంగపుత్ర

మల్కాజిగిరి(సాక్ష్యం):
మల్కాజిగిరి సర్కిల్ జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ కు బదిలీ పై వచ్చి ఉప్పల్ సర్కిల్ ఉప కమిషనర్ గా గోధుమల రాజు గంగపుత్ర బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా మర్యాదపూర్వకంగా కలసిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ ఉప కమిషనర్ గోధుమల రాజు గంగపుత్రకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు గోధుమల రాజు గంగపుత్ర నిరుపేద సంప్రదాయ మత్యకార కులములో జన్మించి ఈ స్థాయికి ఎదగడం శుభపరిణామన్నారు రాజు గంగపుత్ర రానున్న రోజులలో సామాజిక కార్యక్రమాలతో పాటు వయో వృద్ధులు మరియ ప్రతిభ కలిగిన నిరుపేద గంగపుత్ర విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తూ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు



# దాతలకు, కమిటీ సభ్యులకు ఘన సన్మానం

కోదాడ జులై 17 (సాక్ష్యం ):
కోదాడ మండల పరిధిలోని నల్లబండ



గూడెం గ్రామంలో శ్రీ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు కు సహకరించిన దాతలను, కమిటీ సభ్యులను దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో రత్నశ్రీ ,లక్ష్మీ, నర్సమ్మ, వంశీకృష్ణ అనూష,బండ్ల రమేష్ గాంధీ జ్యోతి,సాయి, కాశీ విశ్వనాథం, కృష్ణవేణి ,మారుతి, కిరణ్, వరుణ్ ,అంజమ్మ భక్తులు పూజలో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలకు ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ,ప్రసాద్ రెడ్డి, సుధాకర్, గంట సత్యనారాయణ,కొత్త బ్రహ్మయ్య, నర్రా వెంకటేశ్వరరావు, కొనుగుంట్ల రవి, నవీన్, బండ్ల రమేష్ గాంధీ, కమిటీ సభ్యులు ముంద్ర నరసింహారావు, ముంద్ర రంగారావు, నల్లపాటి ఆదినారాయణ, ముంద్ర రామారావు, ఈదులపురం శ్రీనివాసరావు, కొల్లూరి శేషు, సర్వేశ్వరరావు,నారాయణ, శివరామకృష్ణ,అర్చకులు సాయి శర్మ లను



శాలువాలతో సన్మానించి ఆయన మాట్లాడారు. దేవాలయానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. దాతల సహకారం మరువలేనిది అన్నారు. దాతలు సహకరించడం వల్లనే ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాలు గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలు ప్రమోషన్స్ షెడ్యూల్ ప్రకటన విడుదల చేయాలి

సాక్ష్యం న్యూస్ జులై 17 తొర్రూరు ప్రతినిధి:
రాష్ట్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం వెంటనే బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను విడుదల చేయాలని టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య డిమాండ్ చేశారు. గురువారము టీ.ఎస్.యు.టి.ఎఫ్ తొర్రూర్ మండల శాఖ నిర్వహించిన సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలలోని పాఠశాలలను సందర్శించడం జరిగింది.
ఈ సందర్భంగా నాగ మల్లయ్య మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని మోడల్ స్కూల్, ఉపాధ్యాయుల జీతాలు 010 హెడ్ కింద ఇవ్వాలని,విమెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక పాఠశాలలలో ప్రధానోపాధ్యాయుల పోస్టులు 5571 మంజూరు చేసి బిఈడి,డిఈడి అర్హతలు ఉన్న ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రఫీ,ఉపాధ్యక్షులు చైతన్య,మండల కార్యదర్శి శంకర్,మధు,వెంకటయ్య,




మహేష్,మహేందర్, చిత్రాంజలి, శేషు,సమత,సంగీత ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు,సుల్తానా,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తార కళాశాలలో బోనాల పండుగ

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల




సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో తెలంగాణ సాంప్రదాయక పండుగ అయిన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. ఆషాడంలో వచ్చే బోనాల పండుగ లో వివిధ రూపాలుగా కొలువబడుతున్న అమ్మవారి వివిధ స్వరూపాలుగా వ్యక్తీకరిస్తూ జరుపుకోవడమే ఈ బోనాల పండుగని బోనాల పండుగ యొక్క ప్రాశిష్ఠము, తెలంగాణలో ప్రజలు వివిధ ప్రాంతాలలో వివిధ రూపాల తో జరిపే విధానాన్ని తెలుగు అధ్యాపకులైనటువంటి డాక్టర్ మహంతయ్య విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం అమ్మవారి పేరు మీద బోనాలను పూజించి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి సమీపములోని పోచమ్మ తల్లి ఆలయంలో బోనాలను సమర్పించడం జరిగింది .అధ్యాపక బృందం విద్యార్థినులు అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా అమ్మవారికి పూజలు జరిపి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలవడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ ,ఎన్ ఎస్ ఎస్ అధికారులు ,కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందము, విద్యార్థిని విద్యార్థులు సంతోషంగా పాల్గొనడం జరిగింది.

# అసభ్య పదజాలంతో దూషిస్తున్న ఎమ్మెల్యే

### గాలి భాను ప్రకాశ్‌పై మాజీమంత్రి రోజా ఫిర్యాదు

చిత్తూరు,జూలై17(సాక్ష్యం):
చిత్తూరు జిల్లా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పై స్థానిక పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి ఆర్కే రోజా ఫిర్యాదు చేసారు. తనపై అసభ్య పదజాలంతో దూషిస్తూ, అగౌరవంగా మాట్లాడిన ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ.. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఒక్క అభివృద్ధి పని చేయాలేదు.. గెలిచినప్పటి నుంచి నగరి ప్రజలకు ఆయన కనిపించలేదు అని మండిపడ్డారు. , ఇసుక అక్రమ రవాణాలో ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లను అరెస్టు చేయడం దారుణం అన్నారు. అక్రమ కేసులు పెట్టి మా నేతలను రిమాండ్ కు పంపుతున్నారు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అని ఆరోపించారు.. కేసులు ఎలా పెట్టాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని మాజీ మంత్రి రోజా ఎద్దేవా చేశారు. ఇక, రాజంపేట నుంచి తిరుపతి మీదుగా వచ్చి నగరి మీదుగా ఇసుక చెన్నైకి వెళ్తుందని మాజీమంత్రి రోజా ఆరోపించారు. టిప్పర్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు.. లెక్కల్లో తేడా వస్తే పోలీసులు అరెస్టు చేశారు.. సుప్రీంకోర్టు, హైకోర్టు సోషల్ మీడియా పోస్టులపై ఏం చెప్పిందో పోలీసులకు తెలియదా అని ప్రశ్నించింది. ఎమ్మెల్యే అనుచరులు ఈ ఇసుక దందా చేస్తే.. మా వైసీపీ కౌన్సిలర్లకు సంబంధం ఉందని పోలీసులు అబద్దాలు చెబుతున్నారు.. వైసీపీ నేతలు ఇసుక దందా చేసి డబ్బులు సంపాదిస్తుంటే చంద్రబాబు, లోకేష్ వదిలేస్తారా అని అడిగింది. మూడు జిల్లాలు దాటి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే, అధికారులు ఏం చేస్తున్నారని వైసీపీ నేత రోజా విమర్శించారు.

# గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)
ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు గురువారం పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా మెట్ పెల్లి మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హైస్కూల్ వేంపేట్ ఆరాపేట్ పాఠశాలలో సభ్యత నమోదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు 100 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేస్తామని అదేవిధంగా గురుకుల పాఠశాల పని వేరేలా మార్పునకు ప్రభుత్వానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి ప్రాతినిధ్యం చేశారు త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగా ప్రసాద్ బాలకిషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మద్దిరాల గణేష్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు నడిగడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు



## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్):
పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా అన్నారు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేశారు ప్రజాభివృద్ధి




సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం ఆర్ ఎఫ్ ద్వారా అందజేయడం జరుగుతుందని అని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు కోరే రాజకుమార్ ముద్దం ప్రశాంత్ మజ్జు సమీర్ సర్కార్ షోయబ్ తోపిక్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

### యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని
### దంతాలపల్లి ఎంఈఓ కార్యాలయం మొదట విద్యార్థి సంఘాల ధర్నా
### తెలంగాణ విద్యార్థి ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్
### తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ టిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్

దంతాలపల్లి ప్రతినిధి, జులై 17(సాక్ష్యం న్యూస్):
దంతాలపల్లి సెయింట్ మేరీ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని కేరళ ఒరిస్సా ఉపాధ్యాయులతో విద్యాబోధన చేపిస్తూ, ఫైర్ సేఫ్టీ లేకుండా బస్సులకు ఫిట్నెస్ లేకుండా పాఠ్య పుస్తకాలు యూనిఫాం టైబెల్టు లు ఇదేచ్ఛగా పాఠశాలలోనే అమ్ముతూ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ల పేరుతో అధిక ఫీజుల వసూలు చేస్తున్న సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. గత పది రోజుల క్రితం ఎంఈఓ కి



వినతిపత్రం ఇచ్చినప్పటికీ దర్యాప్తు చేసి ఇప్పటివరకు పాఠశాలపై చర్య తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎంఈఓ జాప్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉదృతమవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్ ప్రవీణ్ వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్ కి ఘన స్వాగతం పలికిన రాజగౌడ్

నారాయణఖేడ్ జూలై 17(సాక్ష్యం న్యూస్ ):
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని గైరాన్ తండాలో రోడ్



సమస్యపైన జాతీయ ఎస్టీ కమిషన్ కి దరఖాస్తు ఇవ్వడం ద్వారా గైరాన్ తండా, నారాయణఖేడ్ ట్రైబల్ గురుకుల పాఠశాల సందర్శనకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్,నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ పట్నం మాణిక్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎకనాథ్, లోకేష్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,జ్ఞానేశ్వర్, పందరి తదితరులు ఘనస్వాగతం పలికారు

## కూటమిపై బురదజల్లడమే జగన్ పని

### గతంలో చేసిన అకృత్యాలను మరచి విమర్శలు
### జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

విజయవాడ,జూలై17(సాక్ష్యం): కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని జగన్ చూస్తున్నారు అని హోం మంత్రి వంగలపూడి ఆరోపించారు. గతంలో చేసిన అకృత్యాలను మరచి అదేపనిగా జగన్, ఆయన అనుయాయులు విమర్శలు చేస్తున్నారని అనిత మండిపడ్డారు. ఈ మేరకు కృష్ణా జిల్లాలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేసింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పర్యటనలను అడ్డుకున్నది మీరు కదా?.. నా మీద ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు.. అవినీతి, అరాచకానికి మీరు విత్తనం వేశారు.. వివేకా హత్యతో ఆ విత్తనం పెరిగింది.. సినిమా డైలాగు బ్యానర్ లో వేస్తే తప్పుకాదు అంటున్నారు.. మరి, గతంలో పట్టాభి బోస్ డీకే అంటే ఎందుకు అరెస్ట్ చేశారు అని ప్రశ్నించారు. మా కార్యకర్తలకు పునకాలు వచాయి.. అందుకే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని అన్నారు.. బోస్ డీకే కూడా సినిమా డైలాగ్ కదా?.. రప్పా రప్పా అంటూ నరుకుతామంటే కేసులు పెట్టారా అని మంత్రి అనిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మా వాళ్ళు నా మాట వినరు అంటూ బెదిరిస్తున్నారా అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పేర్ని నాని నోటికి వచ్చినట్లు-మాట్లాడుతున్నారు.. కుటుంబ సభ్యులను కూడా విమర్శిస్తున్నారు.. చీకటిలో వేసెయ్యలా.. చంద్రబాబు ఇంకా ఎంతకాలం బతుకుతాడు అంటున్నాడు.. వైసీపీ వాళ్లు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏం మాట్లాడినా చెల్లుబాటు- అవుతుందని అనుకుంటే ఎలా?.. గత ప్రభుత్వంలో పెట్టిన కేసులపై.. ఇప్పుడు నమోదు అవుతున్న కేసులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని జగన్ అంటున్నారు.. ఆయన ప్రశాంతి రెడ్డిని ఎలాంటి మాటలు అన్నారో గమనించారా అని అన్నారు. ప్రసన్న వ్యాఖ్యలను కోర్టు కూడా తప్పుబట్టింది.. సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి మాట్లాడిన వ్యక్తి జగన్.. ఆయన నుంచి మంచిని ఆశించడం సరికాదు అని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేసారు.

## లోకేశ్‌పై పదేపదే విమర్శలు సహించం

### సతీష్ కుమార్ రెడ్డికి రాంగోపాల్ రెడ్డి హెచ్చరిక

కడప,జూలై17(సాక్ష్యం): వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పు పొందడానికి నారా లోకేష్ పై ఆరోపణలు చేస్తున్నారని, లోకేశ్‌ను టార్గెట్ చేసి మాట్లాడితే సహించేది లేదని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. గురువారం పులివెందుల పట్టణంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సతీష్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులపై తన స్థాయికి మించి మాట్లాడడం జరుగుతుందన్నారు. 2005లో వేల్పుల కాల్పుల ఘటనలో సంబంధం లేకున్నా జంట హత్య కేసులు పెట్టించడమే కాకుండా వైయస్సార్ గుండాల చేత చంపడానికి ప్రయత్నించిన ఘటనలు మరిచిపోయావా అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఆ సమయంలో టిడిపి పార్టీ నాయకుల ఇళ్లపై దాడులు చేసి కుల్చింది వాస్తవం కాదా అన్నారు. గతాన్ని మరిచి ప్రస్తుతం వైయస్ జగన్ మంచివాడు అని చెప్తుంటే సతీష్ రెడ్డి నైజం అర్థమవుతుంది అన్నారు. వైసీపీ ప్రభుత్వం వస్తే లోకేష్ సింగపూర్ పారిపోతారని ఆరోపణలు చేస్తున్నారని గత 2019 వైసిపి ప్రభుత్వం వస్తే లోకేష్ ఎక్కడికి పారిపోలేదని కుప్పం నుంచి విజయనగరం వరకు పాదయాత్ర వచ్చేసి ప్రజా సమస్యలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం అధికారం రావడానికి ముఖ్యపాత్ర వహించిన వ్యక్తి లోకేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులు చేసి ఉంటే నువ్వు వేసిన అక్రమ లేఅవుట్ లు, నువ్వు పెట్టిన పాఠశాల పై చర్యలు తీసుకుని ఉండేవారమ న్నారు. వైసీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు కుంభకోణాలు చేస్తే అరెస్టు చేయడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. కృష్ణా జలాలను పులివెందులకు తీసుకురావడం కోసం రూ. 650 కోట్లు భూములు కోల్పోయిన వారికి ఇచ్చి నీళ్లు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ది అన్నారు. అంతే కాకుండా టీ-డీపీ లో మీరు ఉన్నప్పుడు అనుచరులను వైయస్ కుటుంబ సభ్యులు హత్యలు చేయించినది వాస్తవం కాదా అన్నారు. నిన్ను నమ్ముకుని పార్టీలో చాలామంది ఆర్థికంగా కాకుండా ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు. ఇప్పటి-కై-నా అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తుగుట్ల రాఘవరెడ్డి, టిడిపి నాయకులు అంకిరెడ్డి, మైసూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఇండోర్ ముందంజ

### ఐదు అవార్డులు గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్
### రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణ

న్యూఢిల్లీ,జూలై17(సాక్ష్యం): కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌తోపాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయ పూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు ఏపీ సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి నారాయణ వెల్లడించారు.

## లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

### అందుకే ఎదురుదాడి విమర్శలు
### మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి

నెల్లూరు,జూలై17(సాక్ష్యం): ఏపీ లిక్కర్ కేసులో అసలు బాస్ జగనేనని ప్రపంచానికి తెలిసిపోయిందని టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భయంతోనే జగన్ అతి క్రూర మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ డిప్రెషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల్లో విలన్స్ నరికేయండి.. ఆ నా కొడుకుని అని అంటారు.. నువ్వు కూడా అదే డైలాగ్ చెబుతావా? ఇటువంటి వాళ్లని చూస్తే రాజకీయాల్లోకి ఎందుకొచ్చామా అనిపిస్తుందని అంటూ కామెంట్స్ చేశారు. టీడీపీ ముఖ్య నేతలు ఏమి చేశారని జైళ్లకి పంపారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లు, పార్టీ కార్యాలయంపై దాడులు ఎందుకు చేయించారని నిలదీశారు. జగన్ బుద్ధిమంతుడు.. తాము అరాచకవాదులమా అంటూ ఫైర్ అయ్యారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. 11 సీట్లతో ప్రజలు ఈడ్చికొట్టారు. అసెంబ్లీకి రావంటావా? రిజైన్ చేయి, మీ ఎమ్మెల్యేలతో రిజైన్ చేయించు. సిట్ కేసులో రూ.3200 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పు అంటూ సోమిరెడ్డి సవాల్ చేశారు. ఇన్ని కేసులు ఉన్నా నోరు మెదపవే. నీ మద్యం తాగించి 33 మందిని చంపేశావ్? లక్షల మందిని బెడ్ ఎక్కించావ్?' అంటూ జగన్‌పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అరాచక పాలన సాగించిన జగన ఇప్పుడు నీతులు పలుకుతున్నారని, మళ్లీ తమదే రాజ్యం అంటూ పోజులు కొడుతున్నారని మండిపడ్డారు. కలలో కూడా ప్రజాలు జగన్‌ను నమ్మరని అన్నారు.

# హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు

**ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు**

**రాయలసీమకు నీరివ్వడమే మా లక్ష్యం**

**సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని**

**ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా**

**మల్యాల పర్యటనలో సీఎం చంద్రబాబు**

**గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు**

**మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల**

కర్నూలు,జూలై17(సాక్ష్యం): రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని



పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం.

తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఐదేళ్లపాటు- రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు- కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు- నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమ లో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు- ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు-కుంటు-న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీ-న్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 21 దేవాలయాల్లో అన్నప్రసాదం ప్రారంభించాం అని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో గురువారం ముఖ్యమంత్రి



చంద్రబాబు నీరు విడుదల చేశారు. జలహారతి ఇచ్చి నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్‌లో రెండు మోటార్లను ఆన్ చేశారు. నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. 12 ఏళ్ల తర్వాత సీమకు 40 టీఎంసీల నీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా జలవనరులశాఖ ఏర్పాటు- చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సీఎం తిలకించారు. ప్రాజెక్టు అలైన్ మెంట్, ఆయకట్టు-, కృష్ణా రివర్ బేసిన్ మ్యాప్‌లను పరిశీలించారు. పంపింగ్ స్టేషన్ వ్యూపాయింట్ నుంచి నీటి విడుదలను వీక్షించారు. నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని ఈ సందర్భంగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది మా పార్టీయే. మీ వైపు ఎంతమంది మారినా.. మా వైపు ఒకే నాయకుడు ఉన్నారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని పయ్యావుల కేశవ్ విమర్శించారు.

# ఇద్దరు సిఎలం భేటీలో తేలిందేమిటి ?

**బడాయి తప్ప పోలవరం,బనకచర్లపై చర్చలేవీ**

**గతేడాది కూడా ఇద్దరు సిఎంల భేటీతో ఒరిగిందేమిటి**

**చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారు**

**మీడియా సమావేశంలో అంబటి రాంబాబు**

అమరావతి,జూలై17(సాక్ష్యం): ఢిల్లీలో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని చెప్పారు.. కొన్ని నిర్ణయాలు వస్తాయని అందరూ ఎదురు చూశారు.. కానీ ఈ సమావేశంలో అసలు ఏ ధమైన చర్చ జరగలేదు అని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. సీఎంల సమావేశంలో బనకచర్లపై అసలు ప్రస్తావనే లేదు.. వాళ్ళ పత్రికల్లోనే ఏపీలో ఒక రకంగా, తెలంగాణలో మరో రకంగా వచ్చింది.. చంద్రబాబు ఇష్టాగోష్టిగా మాట్లాడి బయటకు వచ్చాక ఉభయ రాష్ట్రాలు నాకు సమానమే అని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు.. ఇరిగేషన్ మంత్రి రామానాయుడు కార్యాచరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు.. వాళ్ళ మాటలు వింటుంటే సీఎం చంద్రబాబు మోసపు మాటలు చెబుతున్నారని అనకతప్పదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది 7- 7- 24న ప్రగతి భవన్ లో సమావేశమయ్యారు.. విభజన సమస్యల పరిష్కారం కోసం భేటీ అయ్యామన్నారు.. త్వరలో కమిటీ- వేసి తేల్చేస్తామన్నారు.. ఇప్పటికి ఏడాది దాటింది.. మీరు సాధించింది ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఇక, నీళ్లను రాయలసీమకు తీసుకెళ్లి సస్యశ్యామల చేద్దామన్న ఆలోచన చంద్రబాబు లేదని వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులు తప్ప మీరు చేసిందేమీ లేదు.. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకు వెళ్లాంటే 42 లెవెల్ ఉన్నప్పుడు మాత్రమే సాధ్యం అవుతుంది.. ఇవాళ దాన్ని 41.15 కే చంద్రబాబు అంగీకరించారు.. ఇప్పుడు పోలవరం, బనకచర్లకి 42 నుంచి నీళ్లు ఎలా తీసుకువెళతారు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2027 వరకు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.. అక్కడ పనులు మాత్రం ముందుకు వెళ్ళడం లేదు.. డయాఫ్రమ్ వాల్ చాలా ప్రధానమైంది.. 0.65 వెడల్పుతో వేయాల్సిన డయాఫ్రమ్ వాల్ 0.9 వెడల్పులో వేస్తున్నారు.. ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రవర్తన సరినది కాదు.. ఆయనకు పోలవరం మీద అసలు ఇంట్రెస్ట్ లేదు.. ఆయన దృష్టి మొత్తం మొబలైజేషన్ ఫండ్ మీదే ఉందని మాజీ మంత్రి రాంబాబు ఆరోపించారు. ఎల్లో మీడియా, చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. పోలవరం, బనకచర్ల



మీదనే రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశమంటూ ఎల్లో మీడియా చాలా రోజులుగా హడావుడి చేశాయి.. తీరా చూస్తే అసలు దీనిమీద చర్చే జరగలేదని అంబటి రాంబాబు అన్నారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయాలని ఇలాంటి పనులు చేస్తున్నారు చంద్రబాబూ? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు శాలువాలు కప్పి బయటకు వచ్చారు. రెండు రాష్ట్రాలూ నాకు సమానమంటూ బడాయి మాటలు చెప్పి వచ్చేశారు. మంత్రి రామానాయుడు మాత్రం కమిటీ- వేస్తున్నట్టు- చెప్పి మళ్లీ మోసం చేయాలని చూశారు. విభజన సమస్యల పరిష్కారం కోసం అంటూ గతంలో ఇద్దరు సీఎంలు కలిశారు. ఆ రోజు కూడా తెగ బడాయి మాటలు చెప్పారు. తీరా చూస్తే ఏమీ జరగలేదు. కానీ వారి ఎల్లో మీడియా మాత్రం ఆహాఓహో అంటూ జాకీలు లేపింది. రాయలసీమకు నీరు అందించే ఆలోచనే చంద్రబాబు కు లేదు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతకాలంలో రాయలసీమ కోసం ఒక్క పనైనా ఎందుకు చేయలేదు?. పోలవరంలో 42 మీటర్ల ఎత్తు ఉంటేనే బనకచర్లకు నీరు తీసుకెళ్లటానికి వీలవుతుంది. కానీ పోలవరాన్ని 41 మీటర్ల ఎత్తుకే ఆపేస్తే ఇక బనకచర్ల ఎలా సాధ్యం?. 2027కు పోలవరాన్ని పూర్తి చేస్తామని చంద్రబాబు చెప్పారు. కానీ ఆ స్థాయిలో పనులు జరగటం లేదని ఎల్లో మీడియానే రాసింది. దయాఫ్రం వాల్ నిర్మాణం1.6 మీటర్ల వెడల్పుతో వేయాల్సి ఉండగా కేవలం 0.9 మీటర్లకే వేస్తున్నారు. ఇది పోలవరం ప్రాజెక్టుకే అత్యంత ప్రమాదకరం. ప్రాజెక్టు నిర్మాణ సంస్థతో కుమ్మక్కై చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారు. సీడబ్ల్యూసీ, పోలవరం అథారిటీ- వారు బనకచర్లకు అనుమతులు లేవని తేల్చిచెప్పింది. ఇది చంద్రబాబుకు సిగ్గుచేటు- కాదా?అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు నీరు వదలటానికి చంద్రబాబు వెళ్లటం ఏంటి?. మంత్రులో, అధికారులే చేసే చేసే పనిని చంద్రబాబు చేయటం సిగ్గుచేటు-. హంద్రీనీవా కొత్త ప్రాజెక్టు కాదు. పోలవరం, అమరావతి విషయాలలో చంద్రబాబు దుర్మార్గపు పనులు చేస్తున్నారు. రాయలసీమకు చంద్రబాబు ఏనాడూ ఏమీ చేయలేదు. తప్పు ఒప్పో చూడకుండా పోలీసులు ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు.

# వల్లభనేని వంశీకి షాక్.. ముందస్తు బెయిల్‌పై మళ్లీ విచారించండి

### హైకోర్టుకు సుప్రీం ధర్మాసనం ఆదేశం

న్యూఢిల్లీ,జూలై17(సాక్ష్యం) :అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీం తప్పుబట్టింది. ఈ క్రమంలో గన్నవరం వైసిపి నేత వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పై మరోసారి హైకోర్టులో విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఏపీ ప్రభుత్వ వాదనలు వినకుండా హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టుకు తెలిపారు. విచారించిన



సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పై తాజాగా విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. ఇరువురి వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వారం రోజుల్లో కౌంటరు దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ- వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఇరువురు వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది సుప్రీం. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో ఉన్న వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గన్నవరంలో టీ-డీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, భూ కబ్జా, నకిలీ ఇళ్ల పట్టాల కేసు ఇలా వివిధ కేసుల్లో దాదాపు 137 రోజుల పాటు-జైలులో ఉన్న వంశీ ఇటీ-వలే విడుదలయ్యారు. ఆయనపై నమోదైన కేసుల్లో కొన్నింటికి ముందుస్తు బెయిల్, మరికొన్ని కేసుల్లో షరతులతో కూడిన బెయిల్ లభించడంతో ఈనెల 2న వంశీ విజయవాడ జైలు నుంచి బయటకు వచ్చారు.

# వాళ్ల ప్రేమాభిమానాలు నిజమైనవేనా..?



నమ్మకమే అనుబంధాల్ని శాశ్వతం చేస్తుందంటారు. అయితే ఈ నమ్మకంతోనే ఎదుటివారిని మోసం చేస్తుంటారు కొందరు. స్నేహితుల్లోనే కాదు.. బంధువులు, అత్యంత సన్నిహితుల్లోనూ ఇలాంటి వారుంటారు. మన ముందు ప్రేమగా ఉంటూనే.. వెనకాల మన పతనాన్ని కోరుకుంటారు. మనం సంతోషంగా ఉండడం చూడలేక.. పరోక్షంగా ఆ ఆనందాన్ని హరించాలని చూస్తుంటారు. ఇలాంటి వారితో ఎప్పటికైనా ప్రమాదమే అంటున్నారు నిపుణులు. మంచి వారిగా నటిస్తూనే.. మనసును గాయం చేసే అలాంటి మోసపూరితమైన అనుబంధాల్ని ఎలా గుర్తించాలి? వారితో ఎలా మెలగాలి? తెలుసుకోవాలంటే ఇది చదివేయండి!

**మీతో ఇలా ప్రవర్తిస్తున్నారా?**

వ్యక్తుల ప్రవర్తన/నడవడికను బట్టి వారు మీపై చూపే ప్రేమ, అభిమానం అసలైనవా? నకిలీవా? అనేది గుర్తించచ్చంటున్నారు నిపుణులు.ముందొకలా, వెనకాల మరోలా ప్రవర్తించే వాళ్ల ఆలోచనలు, స్వభావం, చేతలు స్థిరంగా ఉండవు.. పరిస్థితుల్ని బట్టి వాటిని తమకు అనువుగా మార్చుకుంటుంటారు. ఈ క్రమంలో ఎదుటివారు బాధపడతారేమోనన్న ఆలోచన, కనీస జ్ఞానం కూడా వారికి ఉండదు.ఇలాంటి వారు తమ బంధువుల్లో డబ్బు/పలుకుబడి ఉన్న వాళ్లతో అణిగిమణిగి ఉన్నట్లు.. వాళ్ల నిర్ణయాలే సరైనవన్నట్లు ప్రవర్తిస్తుంటారు. అదే ఇతర బంధువుల దగ్గరికి వచ్చేసరికి ఇందుకు భిన్నంగా ప్రవర్తిస్తుంటారు.. తమ ఆలోచనలే సరైనవన్నట్లు గొప్పలు చెప్పుకుంటుంటారు. నకిలీ వ్యక్తుల నవ్వు కూడా నకిలీగానే ఉంటుంది. మీకు మంచి జరిగినా.. మీ పిల్లలకు ఉన్నతోద్యోగాలొచ్చినా.. వాళ్లు ఓర్చుకోలేరు. మీ ముందు నకిలీ సంతోషాన్ని వ్యక్తపరిచినా.. వెనకాల ఈర్ష్య పడుతుంటారు. ఈ క్రమంలో మీపై లేనిపోనివి కల్పించి మీ బంధువులందరికీ మీ గురించి నెగెటివ్‌గా ప్రచారం చేయడానికీ వెనకాడరు. ఎప్పుడూ ఎదుటివారిలో ఏ లోపాలు/తప్పులు కనిపిస్తాయా? వాటి గురించి బంధువులందరికీ చెబుదామా? అన్న ఆలోచనల్లోనే నిమగ్నమవుతుంటారు. ఈ క్రమంలో చిన్న క్లూ దొరికినా.. వాటిని పెద్దవి చేయడానికి ఆరా తీస్తుంటారు. ఇలా అనవసరమైన విషయాల్ని భూతద్దంలో పెట్టి చూస్తూ నలుగురిలో మిమ్మల్ని నవ్వులపాలు చేయాలనుకుంటారు.. అది కూడా వారిపై సందేహం రాకుండానే..!మీపై నకిలీ ప్రేమను, అభిమానాన్ని చూపే బంధువుల కంటికి మీరు ఎంత అందంగా కనిపించినా.. దాన్ని వాళ్లు అంగీకరించరు. ఈ క్రమంలో మీ చర్మ ఛాయ, శరీరాకృతి.. గురించి ద్వంద్వార్థాలు తీస్తూ.. విమర్శిస్తుంటారు.ప్రతి విషయంలోనూ గొప్పలు చెప్పుకొనే తత్వాన్ని ఇలాంటి వ్యక్తులు/బంధువుల్లో గమనించచ్చు. ఎదుటివారి భావాలు ఎలా ఉన్నా తమ మాటలు, చేతలతో వాటిని తక్కువ చేసి చూస్తుంటారు. ఇలా ఒక రకమైన అభద్రతా భావాన్ని వారిలో గుర్తించచ్చు.కష్టాల్లో ఉన్నప్పుడు తమ సహాయం అడుగుతారేమోనని దూరంగా ఉంటారు.. అదే వాళ్లకు కష్టాలు/సమస్యలొస్తే ఎదుటివారి సహాయం అడగడానికి వెనకాడరు. అంతేకానీ.. వాళ్లకు అప్పుడు సహాయం చేయలేకపోయామే, ఇప్పుడు వాళ్ల సహాయం కోరితే ఏమనుకుంటారోనన్న కనీస ఆలోచన కూడా వారికి ఉండదు. ఎంతమంది బంధువుల మధ్య ఉన్నా.. ఎవరి గురించి చర్చ జరుగుతున్నా.. ప్రతిసారీ తమ గురించే, తమ జీవితంలో జరిగిన విషయాల గురించే చర్చించడానికి ఆసక్తి చూపుతుంటారు. ఇలా అందరూ తమ గురించే మాట్లాడుకోవాలన్న ఆతృత వారిలో కనిపిస్తుంటుంది. తమ పొరపాటును అంగీకరించే స్థితిలో వారుండరు. మంచి చెప్పినా వారి తలకెక్కదు. తమ నిర్ణయమే సరైందన్నట్లుగా ఒక రకమైన ఆధిపత్య ధోరణిని వారిలో చూడచ్చు.

**దూరం పెట్టాల్సిందే!**

అయితే ఇలా పైకి మంచిగా ఉంటూనే.. వెనకాల గోతులు తవ్వే నకిలీ వ్యక్తులు/బంధువులతో జాగ్రత్తగా మెలగాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు.ఇలాంటి వారి ప్రవర్తన గురించి ఆలోచిస్తూ మనసు పాడు చేసుకుంటుంటారు కొందరు. కానీ వాళ్లను పట్టించుకోకుండా, ప్రతి విషయంలో వారిని సాధ్యమైనంత దూరం పెట్టడం మంచిదంటున్నారు నిపుణులు. అప్పుడే వాళ్లకు మీరిచ్చే విలువేంటో అర్థం చేసుకొని మీ జీవితంలో కలగజేసుకోకుండా ఉంటారని చెబుతున్నారు. మీ వ్యక్తిగత, కెరీర్‌కు సంబంధించిన ఎలాంటి విషయాల్లోనూ వారి అభిప్రాయాలు, సలహాలు తీసుకోకూడదు. ఒకవేళ కలగజేసుకొని వాళ్లు తమ అభిప్రాయాన్ని/ఆలోచనల్ని చెప్పినా.. వినీ విననట్లుగా ఊరుకోవడం మంచిది. ఇలాంటి వ్యక్తులు/బంధువులు ఏ విషయంలోనైనా మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి వెనకాడరు. కాబట్టి ఇలా జరగకుండా ఉండాలంటే.. ఎదుటివారి ప్రవర్తన సందేహంగా అనిపించిన వెంటనే వాళ్ల నుంచి పూర్తిగా దూరం జరగడం ఉత్తమం. ఇలాంటి బంధువులు భార్యాభర్తలు, అత్తకోడళ్ల మధ్యా నిప్పు రాజేయాలనుకుంటారు. కాబట్టి వాళ్ల మాటలు నమ్మి మీరు గొడవ పడడం కాకుండా.. ఏవైనా సమస్యలొస్తే ముందు నిజానిజాలేంటో తెలుసుకోండి.. ఆపై కలిసి కూర్చొని మాట్లాడుకుంటే బంధాలు దూరమవవు. సమస్యలూ త్వరగా పరిష్కారమవుతాయి. ఇలాంటి వారితో ఒంటరిగా ఉన్నా.. వాళ్ల విషపూరితమైన ఆలోచనలతో ఎదుటివారి మనసులు మార్చడానికీ వెనకాడరు. కాబట్టి అలాంటి వ్యక్తులతో ఒంటరిగా గడపకపోవడం మంచిది. మీకు సంబంధించిన విషయాల గురించి వారు ప్రతికూలంగా స్పందించినా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. మీకు నమ్మకంగా అనిపించే వ్యక్తుల సలహాలు తీసుకొని మీకు నచ్చినట్లుగా ముందుకెళ్లడం శ్రేయస్కరం! ఇలాంటి వ్యక్తుల్ని దూరం పెట్టడం వల్ల వారు తమకు ఎదురుతిరుగుతారేమో, తమ గురించి నెగెటివ్‌గా ప్రచారం చేస్తారేమోనన్న భయం కొంతమందిలో ఉంటుంది. కానీ మనసులోంచి ఆ భయాన్ని తీసేస్తే ఎక్కడా, ఎవరి ముందూ నెర్వస్‌గా ఫీలవ్వాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

# పెళ్లైన కొత్తలో..!



ఈ కాలపు దంపతుల్లో భాగస్వామి కోసం నేనెందుకు మారాలన్న స్వార్థ పూరిత ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఇందుకు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం.. చేతి నిండా సంపాదించడం.. వంటివి కారణాలు కావచ్చు. అయితే ఇద్దరి మధ్య ప్రతి విషయంలోనూ ఈ స్వార్థం పనికి రాదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు.ఈ కాలపు దంపతుల్లో భాగస్వామి కోసం నేనెందుకు మారాలన్న స్వార్థ పూరిత ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఇందుకు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం.. చేతి నిండా సంపాదించడం.. వంటివి కారణాలు కావచ్చు. అయితే ఇద్దరి మధ్య ప్రతి విషయంలోనూ ఈ స్వార్థం పనికి రాదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. ఇది అర్థం చేసుకోలేక చాలామంది దంపతులు తమ వైవాహిక జీవితంలో తొలి ఏడాదే కొన్ని చేదు అనుభవాలు చవిచూడాల్సి వస్తోందంటున్నారు. ఇలా జరగకూడదంటే ఇద్దరూ కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని సూచిస్తున్నారు.

**మార్చుకుంటే తప్పేంటి?!**

పెళ్లయ్యాక అమ్మాయిలు మాత్రమే తమ ఇంటి పేరు మార్చుకోవడం పాత ట్రెండ్. భార్యాభర్తలిద్దరూ ఒకరి పేరు వెనకాల మరొకరి పేరు జోడించుకోవడం ఇప్పుడు కామనైపోయింది. నిజానికి ఇది దాంపత్య బంధంలోని సమానత్వాన్ని చాటుతుంది. అయితే అందరూ ఇలా ఉండచ్చు.. ఉండకపోవచ్చు..! కొంతమంది 'ఇది నా జీవితం.. నాకు నచ్చినట్లుగా ఉంటా.. పెళ్లైతే పేరు మార్చుకోవాల్సిన అవసరమేముంది..!' అనుకోవచ్చు. అయితే ఇది కొన్నిసార్లు ఇద్దరి మధ్య తగాదాలకు దారితీయచ్చు. కాబట్టి ఇంత చిన్న విషయాన్ని పెద్దది చేయకుండా.. ఎవరో ఒకరు సర్దుకుపోవడం లేదంటే ఏ సమస్యా లేకుండా ఒకరి పేరు మరొకరు జోడించుకోవడం.. మంచిది.

**భరోసా కల్పించాలి!**

పెళ్లైన తొలి ఏడాది చాలామంది దంపతులకు కష్టంగా అనిపించే మరో అంశం.. ఆర్థిక విషయాలు! ఎందుకంటే అప్పటిదాకా తమ సంపాదనతో స్వేచ్ఛగా గడిపిన వారు.. ఇప్పుడు కుటుంబం కోసం ఖర్చు పెట్టాల్సి రావచ్చు.. మరికొంతమందికి భవిష్యత్తు కోసం చేసే పొదుపు-మదుపుల గురించి సరైన అవగాహన ఉండకపోవచ్చు.. ఇంకొంతమంది తక్కువ సంపాదనతో ఖర్చులన్నీ నెట్టుకురావాల్సిన పరిస్థితులు తలెత్తచ్చు.. ఇలా కారణమేదైనా ఆర్థిక విషయాల్లో ఇద్దరికీ పొసగక.. పలు భేదాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. ఇలాంటప్పుడు ఇద్దరూ గొడవపడడం మాని.. భవిష్యత్తు కోసం భరోసా ఇచ్చిపుచ్చుకోవాలి. ఇద్దరూ తమ లక్ష్యాలు, ఆలోచనలు చర్చించుకొని.. చక్కటి ప్రణాళిక వేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.. సంసారమూ సాఫీగా సాగుతుంది.

**మొహమాటాలొద్దు!**

పెళ్లంటే రెండు కుటుంబాల కలయిక. కాబట్టి ఇకపై మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా కుటుంబాలను సైతం ప్రభావితం చేయచ్చు. అయితే పెళ్లైన కొత్తలో చాలా జంటలు మొహమాటానికి పోయి.. ఇరు కుటుంబాలను సంతృప్తిపరిచే క్రమంలో కాస్త ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇది వారి దాంపత్య జీవితం పైనా ప్రభావం చూపచ్చు. కాబట్టి మీరు తీసుకునే ప్రతి నిర్ణయం మీ ఇద్దరికీ నచ్చినట్లుగా, పెద్దవాళ్లను నొప్పించకుండా ఉండేలా చూసుకుంటే సరిపోతుంది. తద్వారా మీరూ సంతోషంగా ఉండచ్చు.. అనుబంధాన్నీ దృఢం చేసుకోవచ్చు.

**మితిమీరకుండా..!**

వైవాహిక బంధం శాశ్వతం కావాలంటే దంపతులిద్దరూ సర్దుకుపోవడం ఎంతో ముఖ్యం. అలాగని ప్రతి విషయంలోనూ సర్దుకుపోయినా.. ఒకరంటే మరొకరికి లోకువై.. క్రమంగా గొడవలకు దారితీయచ్చు. అలాగే కొత్తగా పెళ్లైన మోజులో ఎక్కువ సమయం భాగస్వామితో గడపడం మంచిదే అయినా.. కొన్నాళ్లకు ఇది బోర్ కొట్టచ్చు. కాబట్టి ఈ రెండు విషయాలు మితిమీరకుండా చూసుకోవాలి. దీన్ని బ్రేక్ చేయాలంటే ఎవరికి వారు కొంత వ్యక్తిగత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ క్రమంలో మీ స్నేహితుల్ని కలవడం, మీకు నచ్చిన పనులు చేయడం, అభిరుచులకు పదును పెట్టడం.. వంటివి చేస్తే జీవితంలో బోర్ అనే ఫీలింగే రాదు.. ఈ సంతృప్తి దాంపత్య బంధం పైనా సానుకూల ప్రభావం చూపుతుంది.



# అది అపోహే

చాలామంది తల్లులకి పిల్లల్ని చైల్డ్‌కేర్‌లో వదిలేసి ఉద్యోగానికి వెళ్లాలంటే గిల్టీగా అనిపిస్తుంటుంది. పిల్లలు సరిగా ఎదగరేమో, నేనే దగ్గరుండి చూసుకోవాలేమో అని అపోహ పడుతుంటారు. దాంతో మూడు నాలుగేళ్లు వచ్చేవరకూ వాళ్లే చూసుకుంటూ ఉంటారు. అయితే, తోహోకు యూనివర్సిటీ తాజా అధ్యయనం ప్రకారం... మూడేళ్లలోపు పిల్లల్ని కిండర్‌గార్డెన్‌లో ఉంచడం వల్ల వాళ్లలో కమ్యూనికేషన్, వ్యక్తిగత, సామాజిక, ఫైన్ మోటార్ స్కిల్స్ వంటివి పెరిగాయట. ఇంట్లో ఉన్న పిల్లలతో పోలిస్తే, చైల్డ్‌కేర్‌లోని పిల్లలకి కమ్యూనికేషన్, వ్యక్తిగత- సామాజిక నైపుణ్యాలు అధికంగా ఉన్నాయట. వాళ్లమీద వాళ్లకు నియంత్రణ, కోఆర్డినేట్ చేసుకునే తత్వం ఎక్కువట. కాబట్టి, తల్లులు ఎలాంటి ఆందోళన, అపరాధభావం లేకుండా కెరియర్‌ను నిర్మించుకోవచ్చు.

# రెండోసారి ప్రేమలో పడితే..!

వ్యక్తిగత కారణాలు, చిన్న చిన్న మనస్పర్థలే ప్రస్తుతం చాలామంది ప్రేమికుల మధ్య చిచ్చుపెడుతున్నాయి. వారి అనుబంధాన్ని బ్రేకప్ దాకా లాగుతున్నాయి. దీంతో 'వన్‌సైడ్ లవ్' శాశ్వతం కాదు కాబట్టి.. ఇష్టం లేకపోయినా కొంతమంది తమ భాగస్వామితో విడిపోతుంటారు.వ్యక్తిగత కారణాలు, చిన్న చిన్న మనస్పర్థలే ప్రస్తుతం చాలామంది ప్రేమికుల మధ్య చిచ్చుపెడుతున్నాయి. వారి అనుబంధాన్ని బ్రేకప్ దాకా లాగుతున్నాయి. దీంతో 'వన్‌సైడ్ లవ్' శాశ్వతం కాదు కాబట్టి.. ఇష్టం లేకపోయినా కొంతమంది తమ భాగస్వామితో విడిపోతుంటారు. ఇలాంటి వారు మరోసారి ప్రేమలో పడడమంటే అది చాలా అరుదనే చెప్పాలి. మొదటి ప్రేమబంధం తమ జీవితంలో మిగిల్చిన చేదు జ్ఞాపకాలే దీనికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. అయితే మరి నిజంగానే రెండోసారి ప్రేమ పలకరిస్తే.. దాన్ని స్వీకరించాలా? వద్దా? అంటే.. ఆ ప్రేమలో నిజాయతీ ఉంటే దాన్ని స్వీకరించడంలో తప్పు లేదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అయితే ఈ క్రమంలో మొదటిసారి జరిగిన తప్పు మరోసారి పునరావృతం కాకుండా ఉండాలంటే ముఖ్యంగా అమ్మాయిలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.ఒకసారి ప్రేమలో విఫలమయ్యామంటే ఇక ఆ బంధంపై నమ్మకం పూర్తిగా కోల్పోతాం. దీనికి మొదటి అనుబంధంలో ఎదురైన చేదు జ్ఞాపకాలు, ఇతర అంశాలు కారణాలు కావచ్చు. అయితే బ్రేకప్ అయినంత మాత్రాన మన జీవితం ఇక్కడే ఆగిపోదు. కాబట్టి ఆ బాధ నుంచి క్రమంగా బయటపడుతూ కొత్త జీవితాన్ని ప్రారంభించాలంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అంతేకాదు.. ఇలా ఓసారి దెబ్బతిన్న వారు మరోసారి ప్రేమంటేనే విసుగెత్తుతుంటారు. అవతలి వారు తమని నిజాయతీగా ప్రేమిస్తున్నప్పటికీ.. ఇది కూడా బ్రేకప్ అవుతుందేమోనని భయపడుతుంటారు. అయితే ఇలాంటి నిజమైన ప్రేమను అంగీకరించడంలో తప్పు లేదని, ఈ క్రమంలో కొన్ని అంశాల్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగితే ఈ ప్రేమబంధాన్ని శాశ్వతం చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆ సంతోషాన్ని ఆస్వాదించండి!**

మొదటిసారి విఫలమైన ప్రేమ నుంచి పాఠాలు నేర్చుకొని.. రెండోసారి దాన్ని అంగీకరించే క్రమంలో మనసులో కొన్ని భయాలుండడం సహజమే! అలాగని ఎప్పుడూ వాటినే తలచుకుంటూ కూర్చుంటే ముందుకు సాగలేం! ఈ క్రమంలో కొంతమంది మొదటిసారి ఎదురైన చేదు జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంటూ.. ఇప్పుడున్న సంతోషాన్ని కోల్పోతుంటారు. కానీ దీనివల్ల మానసిక ఒత్తిడి తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే మీ ప్రేమను కోరుతూ మీ వద్దకొచ్చే వ్యక్తి తన మనసులో మీపై ఎంత ప్రేముందో వ్యక్తపరచనివ్వండి. ఈ క్రమంలో మీకు అంతగా సందేహం అనిపిస్తే.. 'అసలు నేను మీకు ఎందుకు నచ్చాను? నన్నే ఎందుకు ప్రేమించాలనుకున్నారు?' అని నిర్మొహమాటంగా అడగచ్చు. అలాగే ఇదే సంభాషణలో భాగంగా వారి అభిరుచులు, ఇష్టాయిష్టాలు వంటివి తెలుసుకోవడంతో పాటు మీ అభిరుచులు, ప్రాధాన్యతల గురించి కూడా వారికి వివరించండి. తద్వారా ఇద్దరికీ ఒకరంటే ఒకరికి ఒక కచ్చితమైన అవగాహన ఏర్పడుతుంది. ప్రేమ బంధాన్ని శాశ్వతం చేసుకోవడానికి ఇది తొలి అడుగు అంటున్నారు నిపుణులు.

**గతాన్ని దాచద్దు!**

మీరంటే ఇష్టమంటూ వచ్చిన వ్యక్తి దగ్గర మీ గత అనుబంధం గురించి దాచడం ఎంతమాత్రం కరక్ట్ కాదు. దాని గురించి మూడో వ్యక్తి చెబితే తెలుసుకోవడం కంటే మీరే నేరుగా వారితో చెప్పడం వల్ల మీ ఇద్దరి మధ్య పొరపొచ్చాలు దొర్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఈ క్రమంలో వారికి సంబంధించి గతంలో చేదు జ్ఞాపకాలు, బ్రేకప్స్ ఏమైనా ఉన్నాయేమో అని మనసులో సందేహించే కంటే నేరుగా అడిగేయడం మంచిది. తద్వారా వారి నిజాయతీ గురించి మీకు తెలుస్తుంది. ఇలా ఒకరికొకరు చెప్పుకునే క్రమంలో మీ మనసుల్లో ఉన్న బాధ ఇద్దరినీ మరింత దగ్గర చేస్తుంది. అయితే అంతటితో మీ సంభాషణను ఆపకుండా.. భవిష్యత్తు గురించి కూడా మాట్లాడుకుంటే ఓ పనైపోతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ లక్ష్యాలు, మీరు ఎలా ఉండాలనుకుం టున్నారు? వంటివన్నీ వారితో చెప్పచ్చు. అలాగే భవిష్యత్తులో వారేం చేయాలనుకుంటున్నారో కూడా మీకు ఒక అవగాహన వస్తుంది. ఇలా ఇద్దరూ పంచుకున్న అభిప్రాయాల్ని ఒకరికొకరు గౌరవించుకోవాలే తప్ప విమర్శించడం, ఇది నాకు నచ్చలేదనడం.. అస్సలు సరికాదు.

**వారిని కలుస్తున్నారా?**

ప్రేమబంధం ఎప్పుడూ ప్రైవసీని కోరుకుంటుంది. ప్రేమికులిద్దరూ ఒకరికి ఒకరుంటే చాలనుకుంటుంది.. ఈ క్రమంలో కుటుంబాన్ని, స్నేహితుల్నీ మర్చిపోతుంటాయి కొన్ని జంటలు. కానీ కొత్తగా, అది కూడా రెండోసారి ప్రేమబంధంలోకి అడుగుపెట్టే జంటలు తమ స్నేహితులతో కాస్త సమయం గడపడం మంచిదని చెబుతున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. ఈ క్రమంలో ఓసారి మీ భాగ స్వామిని మీ స్నేహితులకు పరిచయం చేయడం, మరోసారి మీరు వారి ఫ్రెండ్స్‌ని కలవడం.. చేయాలి. తద్వారా మీ భాగస్వామి గురించి మీకు మరిన్ని విషయాలు తెలుస్తాయి. ఇది మీ మధ్య అనుబంధాన్ని మరింత దగ్గర చేయడంతో పాటు మీ ఫ్రెండ్స్ సర్కిల్ కూడా పెరుగుతుంది.

**మిమ్మల్ని మీరు మర్చిపోతున్నారా?**

ప్రేమంటే మనల్ని మనమే మర్చిపోయేలా చేస్తుంది. నిరంతరం భాగస్వామి ధ్యాసలో పడిపోయి.. 'ఇలా ఉంటేనే వారికి నచ్చుతుందేమో?, తనకు ఆ రంగంటే ఇష్టం కాబట్టి ఈ రోజు ఆ కలర్ డ్రస్ వేసుకుంటా?' అంటూ తమ ఇష్టాయిష్టాల్ని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు కొందరు. అయితే ప్రేమ కోసం ఎదుటివారి ఇష్టాయిష్టాల్ని గౌరవించడం వరకు ఓకే కానీ ప్రతి విషయంలో మీ ఇష్టాలను మార్చుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఎదుటివారికి ఇష్టం అనిపించిన ఇవే ఒక్కోసారి మీకు అసౌకర్యంగా అనిపించచ్చు. కాబట్టి మీకు ఏది నచ్చుతుందో ఆ పనే చేయమంటున్నారు నిపుణులు.. తద్వారా మీపై మీకు మరింత ఇష్టం, ఆత్మవిశ్వాసం ఏర్పడతాయి. ఇలా మీలో ఉన్న ఈ ప్రత్యేకత మీ భాగస్వామికీ నచ్చచ్చు. ఇక ఓసారి ప్రేమలో విఫలమయ్యాక ఇలాంటి సెల్ఫ్ లవ్ మిమ్మల్ని మరింత పాజిటివ్‌గా మార్చుతుంది కూడా!

**ప్రేమకు పీటముడి!**

ప్రేమంటే పెళ్లికి ముందే ఉంటుందా? ఆ ప్రేమను పెళ్లితో శాశ్వతం చేసుకున్నాక మునుపటిలాగే ప్రేమించుకోలేరా? అంటే.. అంతకుమించిన ప్రేమను కురిపించుకోవచ్చంటున్నారు నిపుణులు. అందుకే రెండోసారి ప్రేమను అందుకున్నాక, ఆ ప్రేమలోని నిజాయతీని తెలుసుకున్నాక.. ఇక ఆలస్యం చేయకుండా ప్రేమబంధానికి పెళ్లితో పీటముడి వేయమంటున్నారు. ఈ క్రమంలో ముందుగా ఇరు కుటుంబాల్లోని పెద్దల్ని ఒప్పించి ఒక్కటవ్వాలంటున్నారు. ఇలా పెళ్లితో ఇద్దరొక్కటయ్యాక కూడా మీ అనుబంధాన్ని నిత్యనూతనం చేసుకోవాలంటే.. అందుకు అకేషన్స్‌తో పనిలేదు.. మునుపటి లాగే రోజూ ఇద్దరూ కాస్త సమయం గడుపుతూ, ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగితే చాలు.. ఇక మీ అనుబంధాన్ని ఎవ్వరూ విడదీయలేరు. ఈ క్రమంలో ఒకవేళ అప్పుడప్పుడూ చిన్న చిన్న గొడవలు, మనస్పర్థలు వచ్చినా మీ అనుబంధం ముందు అవి నిలవలేవు.



# గంజాయి వాడకంతో దుష్పరిణామాలు

## సీసీటీవీ కెమెరా లపై లాలాగుడా పోలీసుల అవగాహన


సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 17: లాలాపేట్ జనప్రియ అపార్ట్‌మెంట్ లైన్ ఏరియా సమీపంలోని లాలాపేట్



బ్రిడ్జి వద్ద లాలగూడా పోలీసులు గురువారం ప్రజలకు నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజల సహకారం అవసరమని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ సీసీటీవి కెమెరాల ఉపయోగాలపై, అత్యవసర సమయంలో 100 డయల్ ఉపయోగల గురించి మహిళలపై వేధింపులు, సైబర్ క్రైమ్ గంజాయి వాడకంపై జరిగే పరిణామాలపై ఎస్ఐ అమరసింగ్ ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఆషాఢ మాసాన్ని ఆనందమయం చేస్తున్న ఆర్‌ఎస్ బ్రదర్స్ సూపర్ ఆషాఢం కేజీ సేల్

హైదరాబాద్(సాక్ష్యం): కొనుగోలుదారుల అభిరుచులను అంచనా వేసి, వాటికి అనుగుణమైన అమ్మకాల పథకాలను ప్రకటించి, ప్రచారం చేయటంలో ఆర్.ఎస్. బ్రదర్స్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. తెలుగు రాష్ట్రాల్లో ఆషాఢమాస




ప్రత్యేకతను గుర్తించి.. మహిళలు, పురుషులు, పిల్లలకు సంబంధించిన అనేక లక్షల వెరైటీ వస్త్రాలను 'సూపర్ ఆషాఢం కేజీ సేల్' క్యాప్షన్‌తో అన్ని రకాల వస్త్రాలపై 70 శాతం వరకు తగ్గింపు ధరలకు విక్రయిస్తోంది.

**ఆర్.ఎస్. బ్రదర్స్ వారి మరికొన్ని అద్భుతమైన ఆఫర్లు:-**

అలంకారీ ప్రింట్ శారీ కొనుగోలుపై 2వ చీర రూ.39లు మాత్రమే (రూ.3,695ల విలువ గల)
అన్ని రకాల లేడీస్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ పై ఆకర్షణీయమైన ఆఫర్లు

**సూపర్ ఆషాఢం బంగారు ఆఫర్లు:-**

ప్రతి 22/జు బంగారు ఆభరణాల కొనుగోలుపై గ్రాముకి ఫ్లాట్ రూ.200 ల తగ్గింపు
మీ పాత బంగారం ఎక్స్‌చేంజ్ పై గ్రాముకి రూ.100 లు అదనంగా పొందండి
కేజీ వెండి వస్తువుల కొనుగోలుపై - ఫ్లాట్ రూ.5,000లు తగ్గింపు

'నాణ్యతకు నాణ్యత.. తగ్గింపు ధరకు తగ్గింపు ధర' లు విశేషంగా ఆకర్షించడంతో, ఆర్.ఎస్. బ్రదర్స్ వారి షోరూమ్స్ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. తమ పథకం అఖండ విజయం సాధించడం పట్ల సంస్థ అధినేతలు పత్రికా ప్రకటన ద్వారా హర్షాన్ని వ్యక్తం చేస్తూ, కస్టమర్ దేవుళ్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# ఫ్యాక్షన్‌తో సర్వస్వం కోల్పోయిన కుటుంబం

## వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన మంత్రి లోకేశ్

అమరావతి,జూలై17(సాక్ష్యం): ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. రాయలసీమలో బోయ నరసింహులు కుటుంబం ఫ్యాక్షన్ భూతానికి బలి అయ్యింది. ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురు కిరాతకంగా



హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో బోయ నరసింహులు కుటుంబాన్ని మంత్రి లోకేష్.. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటు-ంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీ-డీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారి కాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటు-ంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటు-ంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. బాలుడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటు-ంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు బోయ నరసింహులు కుటు-ంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయం

## ముఖ్య అతిథిగా మండల విద్యా అధికారి శ్రీదేవి

## చైల్డ్ ప్రొటక్షన్ ఫోరం మండల అధ్యక్షుడుగా సామాజిక విద్యావేత్త సేను రాజేష్

సాక్ష్యం న్యూస్ జూలై 17 దంతాలపల్లి ప్రతినిధి: మండల కేంద్రంలోని ఎమ్మార్వీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర చైల్డ్ ప్రొటక్షన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డోనికన కుమారస్వామి ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ మండల అధ్యక్షునిగా సామాజిక విద్యావేత్త సేను రాజేష్ ని నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యా అధికారి శ్రీదేవి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బాలలు ఎదిగే వయసులో తల్లి,దండ్రులు గాని,కుటుంబ సభ్యులు,తోటి మిత్రులు, సహచరులు,పరిసర సమాజ సభ్యులు మరెవరైనా వారితో ఎంతో సంయమనం,క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం చైల్డ్ ప్రొటెక్షన్ మండల అధ్యక్షునిగా నియమితులైన సేను రాజేష్ మాట్లాడుతూ..పిల్లలు తమ చుట్టు ప్రక్కల నెలకొన్న వాతావరణాన్ని, పరిస్థితులను, సంఘటనలను, చర్యలను పరిశీలిస్తూ వాటిని అనుసరిస్తూ పెరుగుతారని అలాంటి సమయ,సందర్భాల్లో వారు దృఢమైన మనస్తత్వంతో ఉన్నతమైన



ఆలోచనలతో గొప్ప వ్యక్తిత్వం గల బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని,అందుకు మనమందరం మన వంతు చిత్తశుద్ధితో పూర్తి సహాయ సహకారాలనందించాలని అన్నారు. 14సం.ల లోపు పిల్లలందరూ పాఠశాలలలో విద్యాభ్యాసంచేయాలే తప్ప ఎక్కడో ఒకచోట ఏదో ఒక పని చేసుకుంటూ



వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోకూడదని చిన్న పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే,పనిలో పెట్టుకున్న వారితో పాటుగా పెట్టించిన వారు కూడా శిక్షార్హులేనని అన్నారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ..చట్ట ప్రకారం 18సం.ల లోపు పిల్లలందరూ బాలలేనని, భారత రాజ్యాంగంలో బాలలకు కూడా ఎన్నో హక్కులను కల్పించిందని,వాటిని అతిక్రమించిన వారందరూ శిక్షార్హులేనని అన్నారు. విద్యార్థి,నిరుద్యోగ జేఏసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ మాట్లాడుతూ బాలల హక్కులు పరిరక్షణ కోసం ఫోరం కు మా విద్యార్థి,నిరుద్యోగ జేఏసి తరఫున పూర్తి సహకారం ఉంటుందని,బాలబాలికలపై అక్రమంగా, అనైతికంగా ఎలాంటి దుర్చర్యలు, దుర్ఘటనలు,అకృత్యాలు జరిగినా అందుకు బాధ్యులైన వారు ఎంతటివారైనా సరే కఠినంగా వ్యవహరించి తగిన శిక్ష పడేటట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి,ఆర్ఐ రాజు,పోలీసు సిబ్బంది సాయి కృష్ణ,శ్రీనివాస్,మార్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల,జులై 17(సాక్ష్యం): అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని నకిరేకల్



ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.గురువారం చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో లబ్ధిదారులకి మంజూర్కెన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు.ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు త్వరగా ఇంటి నిర్మాణపనులను ప్రారంభించాలని అన్నారు.ధర్మారెడ్డి కాలువ మరమ్మత్తు పనులను త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. మొదటి దశలో ఇండ్లు మంజూరు కానీ వారికి రెండవ దశలో మంజూరు చేస్తానని అన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జి కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఎంపీఓ సత్యనారాయణ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సత్యం, కొన్ రెడ్డి ధర్మారెడ్డి, పోకల దేవదాస్,మాజీ ఏ ఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లెంకల విజయెంధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్,మాజీ సర్పంచ్ ఏళ్ళ వెంకట్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దుల లింగస్వామి, మాజీ సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ,నాయకులు కట్టగూరి మల్లేష్,బట్టు ఆయిలేష్,గుడిసె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో... బ్లాక్‌బస్టర్ కిలో సేల్ ఆషాఢం అమ్మకాలు

హైదరాబాద్(సాక్ష్యం): దక్షిణ భారత సంస్కృతిలో ఆషాఢమాసం ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని







దక్షిణాది రాష్ట్రాల సంప్రదాయాలకు పెద్ద పీట వేసే సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు 'షాపింగ్ కిలోల్లో... సంతోషం టన్నుల్లో' క్యాప్షన్‌తో ఆకర్షణీయమైన పథకాన్ని ప్రకటించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఇందులో భాగంగా కంచిపట్టు చీరలపై అందిస్తున్న '1 KG చీరల కొనుగోలుపై 1KG చీరలు ఉచితం' పథకం ఆషాఢమాస కొనుగోలు ప్రియుల్ని విశేషంగా ఆకర్షిస్తోంది.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి మరికొన్ని అద్భుతమైన ఆఫర్లు:

* అన్ని రకాల వస్త్రాలపై, సరికొత్త స్టాకుతో 66% వరకు తగ్గింపు
* కలంకారీ పట్టుచీర కొనుగోలుపై 2వ చీర రూ.49లు మాత్రమే (రూ.4,995ల విలువ గల)
* అన్ని రకాల లేడీస్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ పై ఆకర్షణీయమైన ఆఫర్లు
* బంగారు ఆభరణాలపై ఈ ఆషాఢంలో ఎవ్వరూ ఇవ్వలేని, మరెప్పుడూ రాని సువర్ణావకాశం
* ప్రతి గ్రాము బంగారు ఆభరణాల కొనుగోలుపై 2 గ్రా. వెండి ఉచితం
* కేజీ వెండి వస్తువుల కొనుగోలుపై - ఫ్లాట్ రూ.5,000లు తగ్గింపు
* డైమండ్ ఆభరణాలపై రూ.49,990/- CT
* VA 5% నుండి ప్రారంభం

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్‌లకు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్న కొనుగోలుదారులు వివిధ కేటగిరీలకు చెందిన, వివిధ ధరల్లో అందుబాటులో ఉన్న రకరకాల పట్టు చీరలను పవిత్ర ఆషాఢ పర్వదినాల సందర్భంగా కొనుగోలు చేస్తున్నారు. తమ పథకం విశేష ఆదరణ పొందినందుకు హర్షాన్ని తెలియజేస్తూ, విజయవంతం చేసిన తమ కస్టమర్లకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేతలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# వర్షాకాలపు పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లును ఆమోదించాలి: బీసీ ఎస్ఎఫ్

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 17: ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిధి గా మాదిగ నవ నిర్మాణం సమితి రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి నగేష్, బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు మాట్లాడుతూ వచ్చే వర్షకాలపు పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లును ఆమోదించాలని తెలిపారు.తెలంగాణ ప్రాంత బీజేపీ యంపి లు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోధించి, 9 వ షెడ్యూల్ లో చేర్చే విదంగా భాధ్యత తీసుకోవాలి అని వారు డిమాండ్ చేసారు. తెలంగాణ లో బీసీ రిజర్వేషన్ బిల్లు మీద బీజేపీ పార్టీ వైఖరి ని కూడ తెలియజేయాలి అని వారు తెలిపారు. తెలంగాణ లో బీసీ ఓట్ల తో గెలిచిన మీరు కచ్చితంగా బిల్లును పార్లమెంట్ సమావేశాలలో



ఆమోదింపజేయాలి వారు అన్నారు. బిల్లుకు చట్ట బద్దత కల్పిస్తేనే భద్రత ఉ ంటది అని బీసీ లకు స్థానిక ఎన్నికలలో, విద్యా, ఉద్యోగం, ఉపాధి రంగాలలో 42 శాతం అమలు చేయాలి వారు తెలిపారు. తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ఇంతవరకు బీసీ రిజర్వేషన్ ల పై తమ వైఖరి ని తెలియజేయాలి అని వారు డిమాండ్ చేసారు. ముఖ్యంగా అఖిల పక్ష ఎంపి లతో కలిసి తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి ని తీసుకురావాలి అని వారు తెలిపారు. తెలంగాణ లో బీసీ ల గోస, అస్తిత్వం,వారి హక్కుల కోసం జరుగుతున్న యుద్ధం లాంటిది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ నాయకులు నూకల మధు, భూషన్, చందు, శేఖర్, గణేష్, సురేష్, అభిరామ్,సురేష్, శోభన్, అఖిల్, నరేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుంచి రాజస్థాన్‌కు రోజువారీ ప్రత్యేక రైలు కల్పించండి

## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతి పత్రం అందజేసిన రాజస్థానీ కమ్యూనిటీల సభ్యులు

సికింద్రాబాద్, సాక్ష్యం, జూలై 17: ఢిల్లీలో రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ ను గురువారం హైదరాబాద్‌లో నివసిస్తున్న రాజస్థానీ కమ్యూనిటీకి చెందిన వివిధ సంఘాల సభ్యుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. వీరిలో హైదరాబాద్ కిరానా మర్చంట్ అసోసియేషన్,మహేశ్వరి సమాజ్ హైదరాబాద్ - సికింద్రాబాద్, కుమావత్ సమాజ్ తెలంగాణ,తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ మహేశ్వరి సభ, అఖిల భారతవర్షియ మహేశ్వరి మహాసభ, హైదరాబాద్ - సికింద్రాబాద్ (జిల్లా) మహేశ్వరి సభ ఇతరులు ఉన్నారు. ఈ సంధర్భంగా మంత్రితో వివిధ సంఘాల సభ్యులు మాట్లాడుతూ హైదరాబాద్ నుండి రాజస్థాన్‌కు కొత్త డైరెక్ట్ రోజువారీ రైలు సర్వీసును ప్రవేశపెట్టాలని సభ్యులు అభ్యర్థించారు. రాజస్థాన్ నుండి ఉపాధి, వ్యాపారం, విద్యా ప్రయోజనాల కోసం హైదరాబాద్‌లో స్థిరపడిన పెద్ద సంఖ్యలోని ప్రజలకు ఈ డైరెక్ట్ రైలు సర్వీసు ప్రయోజనకరంగా ఉంటుందని డైరెక్ట్ రైలు సర్వీసు వారి స్వస్థలాలకు వెళ్లడానికి ఆర్థికంగా, సౌకర్యవంతంగా మరియు సురక్షితంగా ప్రయాణ అవకాశాన్ని అందిస్తుందని వారు తెలియజేశారు. మంత్రి అశ్విని వైష్ణవ్ హైదరాబాద్ నుండి జోధ్‌పూర్‌కు నాందేడ్, అకోలా, ఖాండ్వా, భోపాల్, ఉజ్జయిని, రత్లం, అజ్మీర్ మార్గం ద్వారా ప్రత్యామ్నాయ మార్గంలో



రోజువారీ రైలు సర్వీసును నడపడానికి సాధ్యాసాధ్యాలను వెంటనే పరిశీలించాలని సంబంధిత జోనల్ రైల్వేల (సెంట్రల్ రైల్వే, వెస్ట్ సెంట్రల్ రైల్వే, నార్త్ వెస్ట్రన్ రైల్వే అండ్ వెస్ట్రన్ రైల్వే) అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న బైవీక్లీ , వీక్లీ మరియు ప్రయాణిస్తున్న రైళ్లు రద్దీగా ఉండే అహ్మదాబాద్ మార్గంలో నడుస్తున్నందున, కాచిగూడ నుండి భగత్ కి కోఠి (జోధ్‌పూర్) వరకు కొత్త డైరెక్ట్ రోజువారీ రైలు సర్వీసును నడపాలనే అభ్యర్థనను అశ్విని వైష్ణవ్ ఆమోదించారు.



# సరికొత్త సృష్టించిన ఆస్ట్రేలియా

## 27 పరుగులకే విండీస్ ఆలౌట్

**176 పరుగులతో తేడాతో ఓటమి**

**ఆసీస్ చేతిలో 3-0 తేడాతో వైట్‌వాష్**

**ఆరు వికెట్లు తీసిన మిచెల్ స్టార్క్**

**జమైకా కింగ్‌స్టన్ వేదికగా మూడో టెస్ట్**

ఆస్ట్రేలియా టీమ్ సరికొత్త సృష్టించింది. వెస్టిండీస్‌ను కేవలం 27 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇది టెస్ట్‌ల్లో రెండో అత్యల్ప స్కోరు. జమైకాలోని కింగ్‌స్టన్ వేదికగా మూడో టెస్ట్ (డే అండ్ నైట్)లో 175 పరుగులతో విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 3–0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. మొదటి టెస్ట్‌లో 159 పరుగుల తేడాతో.. రెండవ టెస్ట్‌లో 133 పరుగుల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక కెరీర్‌లో వందో టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న మిచెల్ స్టార్క్ భీకర బౌలింగ్‌తో విండీస్ బ్యాట్స్‌మెన్లను బెంబేలెత్తించాడు. స్టార్క్ 6 వికెట్లు తీయగా.. బొలాండ్ 3, హేజిల్‌వుడ్ ఒక వికెట్ తీశారు. ఆసీస్ బౌలర్లకు దెబ్బకు ఏకంగా ఏడుగురు వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్ డకౌట్ అయ్యారు. గ్రేవిస్ అత్యధికంగా 11 పరుగులు చేయగా.. మైకేల్ లూయిస్, అల్జారీ జోసఫ్ తలో 4 పరుగులు చేశారు.ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 225 పరుగులు చేసింది. కామెరాన్ గ్రీన్ 46, స్టీవ్ స్మిత్ 48 పరుగులు మాత్రమే రాణించారు. విండీస్ తరుపున షమర్ జోసెఫ్ 4 వికెట్లు పడగొట్టగా.. జాడెన్ సీల్స్, జస్టిన్ గ్రీవ్స్ తలో మూడు వికెట్లు తీశారు. అనంతరం వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగులకు ఆలౌట్ అయింది. జాన్ కాంప్‌బెల్ అత్యధికంగా 36 పరుగులు చేయగా.. షాయ్ హోప్ 23 పరుగులు చేశాడు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ మూడు వికెట్లు, జోష్ హేజిల్‌వుడ్, పాట్ కమ్మిన్స్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్‌కు తలో వికెట్ దక్కింది. ఆసీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 82 పరుగుల ఆధిక్యం లభించింది.అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా.. 121 పరుగులకు ఆలౌట్ అయింది. కామెరాన్ గ్రీన్ అత్యధికంగా 42 పరుగులు చేయగా.. మిగిలిన బ్యాట్స్‌మెన్ విఫలమయ్యారు. వెస్టిండీస్ జట్టు తరపున అల్జారి జోసెఫ్ ఐదు వికెట్లు తీయగా.. షమర్ జోసెఫ్ నాలుగు వికెట్లు పడగొట్టారు. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్.. 14.3 ఓవర్లలో 27 పరుగులకే కుప్పకూలింది. 10 మంది బ్యాట్స్‌మెన్ రెండెంకెల స్కోరును దాటలేకపోయారు. స్టార్క్ 9 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీయగా.. బోలాండ్ హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. 14వ ఓవర్‌లో వరుసగా మూడు వికెట్లు తీసి.. ఆసీస్ తరుపున టెస్ట్‌ల్లో హ్యాట్రిక్ సాధించిన పదో బౌలర్‌గా నిలిచాడు.స్టార్క్ కేవలం 15 బంతుల్లోనే 5 వికెట్లు పడగొట్టాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా ఐదు వికెట్ల తీసిన బౌలర్‌గా నిలిచాడు. తన మొదటి ఓవర్ మొదటి బంతికే వికెట్ల వేట మొదలు పెట్టిన స్టార్క్.. వరుసగా బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్‌కు పంపించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన ఎర్నీ టోషాక్ (1947లో భారత్‌పై), ఇంగ్లాండ్‌కు చెందిన స్టువర్ట్ బ్రాడ్ (2015లో ఆస్ట్రేలియాపై), ఆస్ట్రేలియాకు చెందిన స్కాట్ బోలాండ్ (2021లో ఇంగ్లాండ్‌పై) పేరిట ఉంది. వీరు ఒక్కొక్కరు 19 బంతుల్లో ఐదు వికెట్లు పడగొట్టారు. ఇప్పుడు స్టార్క్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. తన వందో టెస్ట్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు.

# ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం

## అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై
## సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ ప్రకటన

వెస్ట్ ఇండీస్ ఆల్ రౌండర్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ తర్వాత ఆట నుంచి తప్పుకోనున్నాడు. జులై 21 నుంచి వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఆండ్రీ రస్సెల్‌ను ఎంపిక చేశారు. అయితే అతను సిరీస్ మధ్యలోనే రిటైర్మెంట్ తీసుకుంటాడు.రస్సెల్ రెండో మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటాడు. సిరీస్‌లో రెండో మ్యాచ్ జులై 23న జమైకాలోని సబీనా పార్క్ కింగ్‌స్టన్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్ రస్సెల్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది.37 ఏళ్ల ఆండ్రీ రస్సెల్ 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు, నవంబర్ 15న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తన తొలి, ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆరు నెలల తర్వాత 2011లో రస్సెల్ టీ20, వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు.ఆండ్రీ రస్సెల్ వన్డేల్లో 4, టీ20ల్లో 3 అర్ధ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతని అత్యుత్తమ స్కోరు 92 నాటౌటు, ఇది ఒక రికార్డు. రస్సెల్ ఇన్నింగ్స్ వన్డేలలో తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ఏ ఆటగాడికైనా అత్యధిక స్కోరు ఇదే. .వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది, దీనికి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రస్సెల్ దానికంటే ముందే రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడు. అతను తన కెరీర్‌లో 2 సార్లు ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమయ్యాడు. వెస్టిండీస్ 2012, 2016లో టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది, రెండింటిలోనూ ఆండ్రీ రస్సెల్ కీలక పాత్ర పోషించాడు. 2016 సెమీ-ఫైనల్‌లో అతను టీమ్ ఇండియాపై 20 బంతుల్లో 43 పరుగులు చేశాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 4 ఓవర్లలో కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు.




# తుది జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా ఉండాలి

## నాలుగో టెస్ట్‌లో బుమ్రా కీలకం
## మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించాలంటే తుది జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా ఉండాలని మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా అన్నాడు. ఈ మ్యాచ్ గెలవడం భారత్‌కు కీలకమని, బుమ్రా లేకుండా బరిలోకి దిగడం సరైన నిర్ణయం కాదన్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో టీమిండియా 1-2తో వెనుకంజలో నిలిచింది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి సెషన్ వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా మరో మ్యాచ్ మాత్రమే ఆడాల్సి ఉంది.ఈ సిరీస్‌కు ముందే బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతానని చెప్పాడు. ఈ క్రమంలోనే అతను రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా.. మూడో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. నాలుగో టెస్ట్‌కు బుమ్రా దూరమవుతాడనే ప్రచారం జరుగుతుంది. అయితే నాలుగో టెస్ట్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడించాలని దీప్ దాస్ గుప్తా సూచించాడు. నాలుగో టెస్ట్‌కు 8 రోజుల విశ్రాంతి లభించిందని, రికవరీ అయ్యేందుకు బుమ్రాకు ఈ విశ్రాంతి సరిపోతుందని చెప్పాడు. 'నాలుగో టెస్ట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఆడాలంటే ఖచ్చితంగా ఆడాల్సిందే. బుమ్రాను టీమిండియా తొలి, మూడు, ఐదో టెస్ట్ ఆడించాలనే ప్లాన్ గురించి విన్నాను. కానీ ప్రస్తుతం భారత్ 1-2తో వెనుకంజలో నిలిచింది. నాలుగో టెస్ట్ చాలా కీలకం. కాబట్టి వరల్డ్ బెస్ట్ బౌలర్ అయిన బుమ్రాను బరిలోకి దించాల్సిందే. నాలుగో టెస్ట్‌కు ముందు 8 రోజుల విశ్రాంతి లభించింది. ఐదో టెస్ట్ కంటే నాలుగో టెస్ట్‌లో బుమ్రాను ఆడించాల్సిన అవసరం ఎక్కువగా ఉంది.'అని స్టార్ స్పోర్ట్స్‌తో దీప్ దాస్ గుప్తా చెప్పుకొచ్చాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్ట్ జులై 23 నుంచి ప్రారంభం కానుంది.




# తొక్కిసలాట పాపం ఆర్‌సీబీదే

## హై కోర్టుకు నివేదిక సమర్పించిన కర్ణాటక ప్రభుత్వం



ఐపీఎల్ 2025 విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాట పాపం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)దే అని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. హై కోర్టుకు సమర్పించిన నివేదికలో ఆర్‌సీబీ బాధ్యతారాహిత్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని పేర్కొంది. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ టైటిల్ సాధించడంతో ఆ జట్టు ఆటగాళ్లు, అభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది.బెంగళూరు నగరం వేదికగా నిర్వహించిన విజయోత్సవ వేడుకలకు లక్షలాది మంది అభిమానులు తరలిరావడంతో చిన్నస్వామి స్టేడియం ముందు భారీ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది గాయపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ సంఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక హైకోర్టు సమగ్ర విచారణ జరిపి నివేదికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించిన నివేదికను కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు అందజేసింది. అందులో సంచలన విషయాలను వెల్లడించింది. 'ఆర్‌సీబీ నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట జరిగింది. విజయోత్సవ వేడుకల విషయంలో ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ఏకపక్షంగా వ్యవహరించింది. పోలీసులను సంప్రదించకుండా.. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సోషల్ మీడియా వేదికగా విజయోత్సవ వేడుకల్లో భాగం కావాలని అభిమానులకు పిలుపునిచ్చింది. ఆర్‌సీబీ షేర్ చేసిన ఓ వీడియోలో ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్వయంగా అభిమానులు విజయోత్సవ వేడుకల్లో భాగం కావాలని పిలుపునిచ్చాడు. ఈ పోస్ట్‌ను 44 లక్షల మంది వీక్షించారు. ఈ వీడియో కారణంగా సుమారు 2–3 లక్షల మంది అభిమానులు స్టేడియానికి వచ్చేలా చేసింది. చిన్నస్వామి స్టేడియం సీటింగ్ కెపాసిటీ 35 వేలు కాగా.. అభిమానులు లక్షల్లో తరలి వచ్చారు. గేట్ నంబర్ 1, 2, 21 వద్ద అభిమానులు గేట్లను బద్దలు కొట్టి లోపలికి వచ్చే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌తో పాటు ఈవెంట్ ఆర్గనైజింగ్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) మధ్య సమన్వయం లేకపోవడమే ఈ దురదృష్టకర ఘటనకు కారణం. జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ప్రకారం స్టేడియం లోపల 79 మంది పోలీసులు మాత్రమే ఉన్నారు. బయట ఎవరూ లేరు. అంబులెన్స్‌లు కూడా ఘటన స్థలం వద్ద లేవు. పోలీస్ యంత్రాంగం వైఫల్యం కూడా ఉంది.'అని కర్ణాటక ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఈ రిపోర్ట్‌ను సీక్రెట్‌గా ఉంచేందుకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని హైకోర్టు ఆదేశించడంతో.. ప్రభుత్వం సమర్పించిన వెంటనే బయటకు వచ్చింది. ఇప్పటికే ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ.. ఆర్‌సీబీ మేనేజర్, కేఎస్‌సీఏ అధికారులు, ఈవెంట్ మేనేజర్‌పై కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ తొక్కిసలాట నేపథ్యంలో విజయోత్సవ వేడుకలపై బీసీసీఐ ఆంక్షలు విధించడంతో పాటు పలు గైడ్‌లైన్స్ జారీ చేసింది.

# ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదు

## వెస్టిండీస్‌పై ఫ్రాంచైజీ క్రికెట్ ఎఫెక్ట్ పడింది
## వెస్టిండీస్ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా

ప్రపంచ క్రికెట్‌లో వెస్టిండీస్ జట్టు ఒకప్పుడు భీకరంగా ఉండేది. కరేబియన్ జట్టుతో మ్యాచ్ అనగానే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోయేవారు. కానీ, ప్రస్తుతం విండీస్ క్రికెట్ జట్టు పరిస్థితి పూర్తి భిన్నంగా తయారైంది. అది రోజురోజుకూ పతనమవుతోంది. రీసెంట్‌గా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో 27 పరుగులకే ఆలౌట్ అవ్వడం దీనికి ఓ ఉదాహరణ. అయితే దీనిపై ఆ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా స్పందించాడు. జట్టు ఇలా అయిపోవడానికి విండీస్ క్రికెట్ బోర్డే ప్రధాన కారణం అని అన్నాడు. ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదని, అందుకే 30 ఏళ్లలోపు ఉన్నవాళ్లు సైతం రిటైర్ అవుతున్నారని అన్నాడు. టాలెంట్ ఉన్న వాళ్లను దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు విఫలమైందని పేర్కొన్నాడు. ఈ విషయంలో భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులను చూసి నేర్చుకోవాలని ఫైర్ అయ్యాడు.అంతేకాకుండా వెస్టిండీస్ క్రికెట్ పతనానికి ఫ్రాంచైజీ లీగ్‌లే కారణం అని ఆరోపించాడు. భారీగా ఫీజు చెల్లిస్తున్నందున తమ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడడం కంటే ఐపీఎల్, బిగ్ బాష్ వంటి ఫ్రాంచైజీ లీగ్‌ల్లో ఆడేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నాడు. ఈ కారణంగా తమ ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నారని పేర్కొన్నాడు.

ఇందుకు 29ఏళ్ల పూరన్ ఇటీవల కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించడమే ఉదాహరణగా చెప్పాడు."కెరీర్‌లో తమకు నచ్చిన నిర్ణయం తీసుకునే ఆటగాళ్లు చాలా అనేకం ఉన్నారు. ఇందులో నికోలస్ పూరన్ లాంటి టాలెంటెడ్ క్రికెటర్లూ ఉన్నారు. అతడు 29 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. పూరన్ ఎందుకిలా చేశాడో అందరికీ తెలుసే. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఆరుదాకా ఫ్రాంచైజీ లీగ్‌లు ఉన్నాయి. ఇవన్నీ తమ ప్లేయర్లకు భారీగా ఫీజు చెల్లిస్తున్నాయి" అని లారా రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు. అయితే ఈ పరిస్థితికి విండీస్ బోర్డే కారణం అని లారా అన్నాడు కాగా, 29ఏళ్ల పూరన్ రీసెంట్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి ఆశ్చర్యపర్చాడు. టీ20 స్టార్ గా పేరున్న పూరన్ పొట్టి ఫార్మాట్‌లో 106 టీ20ల్లో 2275 పరుగులు చేశాడు. 61 వన్డేల్లో 1,983 రన్స్ సాధించాడు. ఇందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలున్నాయి. అయితే 2026లో టీ20 వరల్డ్‌కప్ నేపథ్యంలో పూరన్ రిటైర్మెంట్ ఇవ్వడం విండీస్ జట్టుకు తీవ్ర నష్టం అని చెప్పవచ్చు.

# ఫిట్‌గా లేకపోతే పక్కన పెట్టండి

## టీమిండియా దిగ్గజ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్

ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రాకు పదే పదే రెస్ట్ ఇవ్వడాన్ని టీమిండియా దిగ్గజ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ తప్పుబట్టాడు. ఫిట్‌గా లేకుంటే సిరీస్ మొత్తానికి పక్కన పెట్టాలని సూచించాడు. ఒక మ్యాచ్ ఆడి మరో మ్యాచ్ రెస్ట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించాడు. ఇవేం పిల్ల చేష్టలు అంటూ టీమిండియా మేనేజ్‌మెంట్‌పై అసహనం వ్యక్తం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతాడని సిరీస్ ప్రారంభానికి ముందే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా కూడా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతానని తెలిపాడు.ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ మూడు టెస్ట్‌ల్లో టీమిండియా ఒకే ఒక్క మ్యాచ్ గెలిచింది. సిరీస్‌లో 1–2తో వెనుకంజలో నిలిచింది. సిరీస్‌పై పట్టు సాధించాలంటే టీమిండియాకు నాలుగో టెస్ట్ గెలవడం అత్యంత కీలకం. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా.. బుమ్రా నాలుగో టెస్ట్‌కు దూరమవుతాడనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నిర్ణయాన్ని మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. నాలుగో టెస్ట్‌కు 8 రోజుల విశ్రాంతి లభించిందని, బుమ్రాను ఖచ్చితంగా ఆడించాలని సూచిస్తున్నారు.తాజాగా ఈ వ్యవహారంపై ఓ ఛానెల్‌తో మాట్లాడిన దిలీప్ వెంగ్‌సర్కార్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'భారత జట్టు తరపున ఆడటం ముఖ్యం. ఫిట్‌గా లేకపోతే సిరీస్ నుంచి తప్పుకోండి. అతని(బుమ్రా)కి తొలి టెస్ట్ తర్వాత 7–8 రోజుల విశ్రాంతి లభించింది. అయినా రెండో టెస్ట్‌కు దూరంగా ఉంచడం ఆమోదయోగ్యమైన నిర్ణయం కాదు. బహుశా గంభీర్, అగార్కర్‌కు ఇలా చేయడం నచ్చుతుందేమో. నాకు మాత్రం ఇలా ఆటగాళ్లు తమకు నచ్చిన మ్యాచ్ ఆడటం అస్సలు నచ్చదు. ఫిట్‌గా ఉంటే జట్టుకు అందుబాటులో ఉండాలి. జట్టు తరఫున అన్ని మ్యాచ్‌లు ఆడాలి. బుమ్రా వరల్డ్ క్లాస్ బౌలర్. అతను భారత్‌కు విజయాలు అందించగలడు. ఒక్కసారి విదేశీ పర్యటనకు వచ్చేరంటే.. జట్టు తరఫున ప్రతీ మ్యాచ్ ఆడాలి. వ్యక్తిగత ప్రాధాన్యత ఆధారంగా మ్యాచ్‌లను ఎంచుకునే ఆస్కారం ఇవ్వద్దు.'అని దిలీప్ వెంగ్‌సర్కార్ చెప్పుకొచ్చాడు.

# అదరగొట్టిన భారత మహిళల జట్టు

## ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో విజయం

సౌథాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌పై తొలి టీ20 సిరీస్‌ను 3–2 తేడాతో ఇప్పటికే నెగ్గిన టీమ్‌ఇండియా, ఇప్పుడు అదే జోష్‌లో తొలి వన్డేలో రాణించింది.అలా మూడు వన్డేల సిరీస్‌లో భారత్ శుభారంభం చేయగా, తొలి వన్డే ఆసక్తికరంగా సాగింది. హర్మన్‌సేన ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. అయితే తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది.బర్త్ డే గర్ల్ సోఫియా డంక్లీ (83: 92 బంతుల్లో 9 ఫోర్లు), డేవిడ్‌సన్ రిచర్డ్స్ (53) అర్ధశతకాలతో రాణించారు. దీంతో ఆ జట్టు స్కోరు 250 దాటింది. క్రాంతి గౌడ్ (2/55), స్నేహ్ రాణా (2/31) ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ తీసింది. అమన్‌జోత్ కౌర్ మరో వికెట్ తీసింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీప్తి శర్మ (62బి: 64 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) చెలరేగింది. తన మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (48: 54 బంతుల్లో 5 ఫోర్లు) అదరగొట్టింది. కానీ అర్ధశతకం మిస్ చేసుకుంది.వికెట్‌కు 90 పరుగులు జోడించిన దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్ (48) జట్టును విజయపథంలో నడిపించారు. ప్రతీకా రావల్ (36), స్మృతి మంధాన (28), హర్లీన్ డియోల్



(27), హర్మన్ ప్రీత్ కౌర్ (17), రీచా ఘోష్ (10), అమన్‌జోత్ కౌర్ (20బి: 14 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఛార్లెట్ డీన్ 2, లారెన్ బెల్, సోఫీ ఎకెల్‌స్టోన్, లారెన్ ఫైలర్ ఒక్కో వికెట్ తీశారు. తొలి వన్డేలో విజయంతో విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1–0తో ఆధిక్యం సాధించింది. లక్ష్య ఛేధనలో టీమిండియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. దూకుడుగా ఆడే ప్రయత్నంలో స్మృతి మంధాన(28) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగింది. దాంతో తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యమే నమోదైంది. ఆ తర్వాత ప్రతీకా రావల్ ఔటవ్వగా, హర్లీన్ డియోల్ వెనువెంటనే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(17) తన వైఫల్యాన్ని కొనసాగించింది. దాంతో భారత్ 124 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జెమీమాతో కలిసి దీప్తి శర్మ జట్టును ఆదుకుంది. ఈ క్రమంలో దీప్తి శర్మ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జెమీమా తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకుంది. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే రిచా ఘోష్(10) కూడా ఔటవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. భారత విజయానికి చివరి 33 బంతుల్లో 33 పరుగులు చేయాల్సి రాగా.. అమన్‌జోత్ కౌర్(14 బంతుల్లో 3 ఫోర్లతో 20 నాటౌట్) దూకుడుగా ఆడి భారత విజయాన్ని లాంఛనం చేసింది. వరుసగా రెండు బౌండరీలు బాది విజయాన్ని అందించింది.



# NATSలో హాట్ టాపిక్‌గా 'శంబాల'.. పోస్ట్-ప్రొడక్షన్ పనుల్ని త్వరలోనే పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధం అవుతున్న టీం

యంగ్ హీరో, వెర్సటైల్ యాక్టర్ ఆది సాయి కుమార్ ప్రస్తుతం 'శంబాల : ఎ మిస్టికల్ వరల్డ్' చిత్రంతో అందరినీ ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నారు. ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ టీజర్ అందరిలోనూ ఉత్కంఠను రేకెత్తించిన సంగతి తెలిసిందే. శంబాల టీం వదిలిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, మేకింగ్ వీడియో ఇలా అన్నీ కూడా సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారాయి. ఇక తాజాగా నిర్వహించిన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (NATS) కార్యక్రమంలో 'శంబాల' టీజర్ హాట్ టాపిక్‌గా మారింది.

విదేశాలలో తెలుగు సంస్కృతి, సినిమా సెలెబ్రేట్ చేసే ప్రతిష్టాత్మక సమావేశాలలో ఒకటైన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (NATS) 2025 కార్యక్రమంలో టాలీవుడ్ ప్రముఖులంతా సందడి చేశారు. ఈ క్రమంలో అక్కడ 'శంబాల' టీజర్‌ను ప్రదర్శించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్, సమంత, శ్రీలీల వంటి టాప్ స్టార్లు హాజరైన ఈ కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో 'శంబాల' హాట్ టాపిక్‌గా నిలవడం విశేషం.

శంభాల టీజర్‌ను సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ కచేరీలో ప్లే చేశారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన వేదికను అలరించింది. కార్యక్రమానికి హాజరైన అతిరథ మహారథుల నుంచి ఈ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రస్తుతం 'శంభాల: ఎ మిస్టికల్ వరల్డ్' పోస్ట్–ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భారీ స్థాయిలో ఈ మూవీని ఓ విజువల్ వండర్‌గా, టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉండేలా నిర్మిస్తున్నారు.

యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ మూవీని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ వంటి వారు నటించారు. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా ప్రవీణ్ కె. బంగారి అద్భుతమైన విజువల్స్ అందించగా.. శ్రీచరణ్ పాకాల నేపథ్య సంగీతం అందరినీ ఆకట్టుకునేలా ఉంది.

టీజర్ రిలీజ్ చేసిన తరువాత సినిమా మీద ట్రేడ్ వర్గాల్లో అంచనాలు పెరిగాయి. థియేటర్ , ఓటీటీ రైట్స్ విషయంలో అందరూ పోటీ పడుతున్నారని తెలుస్తోంది. ఈ మూవీ రిలీజ్ డేట్‌ను త్వరలోనే మేకర్లు ప్రకటించనున్నారు.

# పరదా' కంటెంట్ చాలా యూనిక్ గా ఉంది

సినిమా బండి ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. రాజ్ ఇటీవల 'శుభం' సినిమాతో సమంతతో కలిసి బ్లాక్‌బస్టర్‌ను అందించారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాగ్ మయూర్ కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

సినిమా రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్ యత్ర నార్యస్తు అనే పాటను కూడా లాంచ్ చేశారు. 'పరధ' సినిమా ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనుపమ పరమేశ్వరన్ సాంప్రదాయ చీరలో కనిపించారు. బ్యాక్ డ్రాప్ లో దేవత విగ్రహం ఆధ్యాత్మిక, ఎమోషనల్ కోర్ ని యాడ్ చేసింది.

గోపి సుందర్ అద్భుతంగా స్వరపరిచిన యత్ర నార్యస్తు మహిళల బలం, దైవత్వాన్ని సెలబ్రేట్ చేసుకునే ట్రాక్. మహిళల శక్తిని, పవిత్రతను స్ఫూర్తిదాయకంగా చూపిస్తూ.. దైవత్వాన్ని ప్రెజెంట్ చేస్తోంది. వినిపించే ప్రతి లైన్ వెనక ఓ బలమైన భావం వుంది. వనమాలి రాసిన అర్థవంతమైన పదాలు, అనురాగ్ కులకర్ణి వోకల్స్.. పాటను భావోద్వేగాలతో నింపేస్తాయి.
పాటలో కనిపించే సన్నివేశాలు ఎంతో మనసుని కదిలించేలా వున్నాయి. తెలుపు చీర కట్టుకున్న అనుపమ పాత్రపై గ్రామస్తులు ఓ బాధాకరమైన సంప్రదాయాన్ని అమలు చేస్తారు. ఆమె కుటుంబం బాధతో కనిపిస్తుంది. ఈ సీన్ మహిళలు ఎదుర్కొంటున్న సమాజపు సమస్యల్ని స్పష్టంగా చూపిస్తూ, సినిమాకి భావోద్వేగతతో కూడిన టోన్‌ను ప్రెజెంట్ చేస్తోంది. పరదా సినిమా సంచలనకరమైన కథను చెప్పబోతుందని టీజర్, పాట, ప్రమోషన్స్ చూస్తే అర్థమవుతోంది. ఫస్ట్ సాంగ్, గ్లింప్స్, మిగతా ప్రమోషనల్ మెటీరియల్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాకి మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రాఫర్‌గా, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.
రిలీజ్ డేట్ అండ్ సాంగ్ లాంచ్ ప్రెస్ మీట్ కి హీరో సత్యదేవ్, నిర్మాత సురేష్ బాబు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.
ప్రెస్ మీట్ లో హీరో సత్యదేవ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఆగస్టు 22న ఈ సినిమా వస్తుంది. చాలా అద్భుతమైన డేట్ అది. కచ్చితంగా సినిమా మంచి విజయాన్ని సాధిస్తుంది. సురేష్ బాబు గారు మంచి సినిమాని ఎప్పుడు సపోర్ట్ చేస్తారు. ఈ సినిమా నిర్మాతలతో నేను ఇంతకుముందు ఒక సినిమా చేశాను. చాలా పాషన్ అన్న ప్రొడ్యూసర్స్. ఈ సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు డైరెక్టర్ ప్రవీణ్ కి ఈ సినిమా మరెన్నో అద్భుతమైన అవకాశాల్ని తీసుకొస్తుంది. అనుపమ డిఫరెంట్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఈ సాంగ్ నాకు చాలా నచ్చింది. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. అందరికీ విష్ యు ఆల్ ద వెరీ బెస్ట్. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూడండి. ఇలాంటి సినిమాలు సపోర్టు చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు.
ప్రొడ్యూసర్ సురేష్ బాబు మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. మనం జీవితంలో ముందువెళ్తున్న కొద్ది భయం మోటివేషన్ అనే రెండు ఫ్యాక్టర్స్ ఉంటాయి. విజయ్ తీస్తున్నప్పుడు ఎందుకంత రిస్క్ చేస్తున్నారు అనే భయం ఉండేది. ఈ సినిమా ట్రైలర్ చూపించాడు. షాక్ అయ్యాను. అంత అద్భుతంగా తీశారు. తర్వాత సినిమా చూస్తానని చెప్పా.ను సినిమా చూశాను. చాలా అద్భుతంగా ఉంది. చాలా ప్యాషన్ తో ఈ సినిమా చేశారు. ఒక కొత్త రకమైన కథ చెప్పాలి అనే తపన కనిపించింది. ఇలాంటి సినిమా తీయడం అంత ఈజీ కాదు. చాలా ఎక్స్పెన్సివ్ సినిమా ఇది. ఇంత అద్భుతమైన విజువల్స్ తో మంచి నటీనటులతో సినిమా తీసినందుకు నిర్మాతలకు అభినందనలు. అనుపమ, దర్శన... ఈ సినిమాలో ఉన్న అందరూ అద్భుతంగా పెర్ఫాం చేశారు. టీమ్ అందరికీ విష్ యు ఆల్ ది వెరీ. ఆగస్టు 22న ఈ సినిమా వస్తుంది. మేము డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. అందరూ వచ్చి సినిమాని చూడాలని కోరుతున్నాము'అన్నారు

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన సత్యదేవ్ గారికి సురేష్ బాబు గారికి థాంక్యూ వెరీ మచ్. ఇది చిన్న సినిమా



అంటున్నారని ఈ సినిమా ద్వారా మేము చెప్పదలుచుకున్న కంటెంట్ చాలా పెద్దది. ఇందులో చాలా కమర్షియల్ మూమెంట్స్ ఉంటాయి. మీరు తప్పకుండా సినిమా చూడండి. అది మీకు అర్థమవుతుంది. ఆగస్టు 22న ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. ఫైనల్ గా సినిమాని థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం అనేది చాలా ఆనందాన్ని ఇస్తుంది. ఈ సినిమాని సపోర్ట్ చేస్తున్న అందరికీ పేరుపేరునా థాంక్యూ సో మచ్. ఇది చాలా బోల్డ్ స్టెప్. ఇలాంటి సపోర్ట్ లేకపోతే మేము ఏమి చేయలేం. పరదా సినిమాని మీరందరూ కూడా బిగ్ స్క్రీన్ లో చూడాలనేది మా డ్రీమ్. ఒక స్టిరియోటైప్ బ్రేక్ చేయడం మా అందరి అల్టిమేట్ గోల్. దానికి మీరందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సినిమా చూడండి. కచ్చితంగా డిసప్పాయింట్ అవ్వరు. థాంక్యూ వెరీమచ్'అన్నారు.
ప్రొడ్యూసర్ విజయ్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఓ బేబీ సినిమాకి వర్క్ చేస్తున్నప్పుడు సురేష్ ప్రొడక్షన్లో పనిచేస్తున్నాను అని ఆనందపడ్డాను. సురేష్ బాబు గారి దగ్గర డైరెక్ట్ గా ఇండైరెక్టుగా చాలా విషయాలు నేర్చుకున్నాను. సురేష్ బాబు గారితో నాకు చాలా మంచి అనుబంధం ఉంది. సత్య వెరీ టాలెంటెడ్ యాక్టర్. సురేష్ బాబు గారు సత్య ఇద్దరు కూడా ఈవెంట్ కి రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ పాటకు వనమాలి గారు గోపి సుందర్ అనురాగ్ అద్భుతమైన అవుట్ పుట్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు. అనుపమ ఒప్పుకోకపోతే ఈ సినిమా ఉండేది కాదు. దర్శన, సంగీత గారికి థాంక్యూ. డైరెక్టర్ ప్రవీణ్ అద్భుతంగా సినిమా తీశారు. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు.
ప్రొడ్యూసర్ శ్రీధర్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. సురేష్ బాబు గారు ఈ కార్యక్రమానికి రావడం మా అందరికి చాలా ఆనందంగా ఉంది. సత్యదేవ్ గారు మాకు చాలా సన్నిహితుడు. మా మధ్య ఉన్న అనుబంధం ప్రత్యేకమైనది. ఆయన ఈవెంట్ కు వచ్చి మమ్మల్ని బ్లెస్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇష్టంగా చాలా కష్టపడి చేసిన సినిమా ఇది. మూడేళ్ల ప్రయాణం. చాలా మంచి డేట్ కి సినిమా వస్తోంది. ఈ సినిమా ప్రయాణంలో సురేష్ బాబు గారు మాకు చాలా వాల్యుబుల్ సజెషన్స్ ఇచ్చారు. అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారు. ఇలాంటి సినిమాలు రావాలంటే ఖచ్చితంగా అలాంటి పెద్దల సహాయ సహకారాలు ఉండాలి. ఆయన సపోర్ట్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అనుపమ గారికి సంగీత గారికి దర్శన రాజేంద్ర గారికి గోపి సుందర్ గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మెగాస్టార్ చిరంజీవి గారి బర్త్ డే ఆగస్టు 22న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఇది మాకు చాలా మెమొరబులిటీ. తప్పకుండా మీరందరూ సినిమాని ఆశీర్వదించి గొప్ప విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను'అన్నారు.

డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల మాట్లాడుతూ... ఆగస్టు 22 మన మెగాస్టార్ గారి బర్త్డే. అంతకుమించి మంచి డేట్ దొరకదు. సురేష్ బాబు గారికి థాంక్యూ సో మచ్. సురేష్ బాబు గారు మాకు ఇన్స్పిరేషన్. సురేష్ బాబు గారికి సినిమాలు అంత ఈజీగా నచ్చవు. కానీ ఈ సినిమా చూసి కంట్లో నీరు పెట్టుకున్నారు. సత్యదేవ్ గారు సాంగ్ ఇలా చేయడం చాలా ఆనందంగా ఉంది. గోపీసుందర్ గారు అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు. ఈ సినిమాలో పాటలన్నీ మనసుకి హత్తుకుంటున్నాయి. సినిమా బండి, శుభం తర్వాత ఈ సినిమా నాకు చాలా పెద్ద ఫిల్మ్. చాలా హానెస్ట్ గా ఈ సినిమా చేశాం. చాలా ఇంట్రెస్టింగ్ ఫిలి. మాకిది బాహుబలి లాంటి సినిమా. తప్పకుండా మా సినిమాని మీరందరూ ఎంకరేజ్ చేస్తారని మన ఆశిస్తున్నాను. థాంక్యూ సో మచ్'అన్నారు,. మూవీ యూనిట్ అంతా ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

# 'హరి హర వీరమల్లు' సినిమాలో నటించడం నా అదృష్టం

## 'హరి హర వీరమల్లు' చిత్రం అద్భుతంగా ఉంటుంది: కథానాయిక నిధి అగర్వాల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడిన యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఈ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది చిత్ర బృందం. అందులో భాగంగా తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన కథానాయిక నిధి అగర్వాల్.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

హరి హర వీరమల్లు అనేది ఒక భారీ చిత్రం. ఇందులో నటించే అవకాశం రావడమే గొప్ప విషయం. అలాంటిది నాకు పంచమి అనే శక్తివంతమైన పాత్ర లభించింది. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. పవన్ కళ్యాణ్ గారికి, నాకు మధ్య సన్నివేశాలు బాగుంటాయి. అలాగే నా పాత్ర కనిపించే పాటల్లో కూడా వైవిధ్యం ఉంటుంది. పంచమి పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు.

**పవన్ కళ్యాణ్ గారితో కలిసి నటించడం ఎలా ఉంది?**

పవన్ కళ్యాణ్ గారితో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. పవన్ కళ్యాణ్ గారికి ఎంతో స్టార్డం ఉంది, ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఆయన సినిమా అంటే ఖచ్చితంగా ఎక్కువమంది ప్రేక్షకులకు చేరువ అవుతుంది. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే.. పవన్ కళ్యాణ్ గారితో ఒక్క సినిమా చేసినా ఒకటే. పవన్ కళ్యాణ్ గారి నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఆయనకు సాహిత్యం అంటే ఎంతో ఇష్టం. ముఖ్యంగా తెలుగు సాహిత్యం ఎక్కువ చదువుతారు. ఆయనకు ఎంతో నాలెడ్జ్ ఉంది.

**ఇద్దరు దర్శకులు క్రిష్ గారు, జ్యోతి కృష్ణ గారితో పని చేయడం ఎలా అనిపించింది?**

క్రిష్ గారు నన్ను పంచమి పాత్రకు ఎంపిక చేశారు. అలాగే జ్యోతి కృష్ణ గారు సరైన సమయానికి దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు స్పెషల్. జ్యోతి కృష్ణ గారు సాంకేతికంగా గొప్పగా ఆలోచిస్తారు. సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకొని.. ఈ తరానికి తగ్గట్టుగా పని చేస్తారు.

**ఎ.ఎం. రత్నం గారి గురించి?**

ఎ.ఎం. రత్నం గారు గొప్ప నిర్మాత. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. సినిమాని నమ్మి ఇన్నేళ్లు బలంగా నిలబడ్డారు. చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. రత్నం గారిలా అందరూ ఉండలేరు. ఐదేళ్ల పాటు ఈ సినిమాని తన భుజాలపై మోశారు. రత్నం గారికి హ్యాట్సాఫ్.

**ట్రైలర్ కి వచ్చిన స్పందన ఎలా అనిపించింది?**

ట్రైలర్ రాకముందు కొందరు ఈ సినిమా ఎలా ఉంటుందనే అనుమానాలు వ్యక్తం చేశారు. అందరి అనుమానాలను ట్రైలర్ పటాపంచలు చేసింది. మేము ఊహించిన దానికంటే ట్రైలర్ కి ఇంకా అద్భుతమైన స్పందన లభించింది.

**హరి హర వీరమల్లులో పవన్ కళ్యాణ్ గారితో, రాజాసాబ్ లో ప్రభాస్ గారితో కలిసి నటించడం ఎలా ఉంది?**

ఎంత పెద్ద స్టార్స్ అయితే అంత హంబుల్ గా ఉంటారేమో అని వారిద్దరినీ చూస్తే అనిపించింది. పవన్ కళ్యాణ్ గారు గొప్ప నటుడు. పాత్రలో సులభంగా ఒదిగిపోతారు. ప్రభాస్ గారు చాలా మంచి మనిషి. అందరూ చెప్పినట్టుగానే ఆయన నిజంగానే డార్లింగ్.

**పంచమి పాత్ర గురించి చెప్పినప్పుడు మీ రియాక్షన్ ఏంటి?**

క్రిష్ గారు కలిసి నా పాత్ర గురించి, కథ గురించి వివరించారు. ఆయన చెప్తున్నప్పుడే ఈ సినిమా చేయాలనుకున్నాను. ఎందుకంటే భారీ సినిమా, పవన్ కళ్యాణ్ గారితో నటించే అవకాశం, రత్నం గారు లాంటి లెజెండరీ ప్రొడ్యూసర్. ఇవన్నీ ఉన్నప్పుడు ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే ఓకే చెప్పాలని నిర్ణయించుకున్నాను. అదృష్టం కొద్దీ ఇంత గొప్ప సినిమాలో నటించే అవకాశం రావడమే కాకుండా.. మంచి పాత్ర కూడా దక్కింది.

**హరి హర వీరమల్లులో మీకు ఛాలెంజింగ్ గా అనిపించిన సన్నివేశం?**

భరతనాట్యం నేపథ్యంలో ఒక సన్నివేశం ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ సమయం ఛాలెంజింగ్ గా అనిపించింది.

**కీరవాణి గారి సంగీతం గురించి?**

పీరియడ్ సినిమాలకు కీరవాణి గారు పెట్టింది పేరు. పైగా ఆస్కార్ విజేత. వీరమల్లుకి అద్భుతమైన సంగీతం అందించారు. ముఖ్యంగా నేపథ్య సంగీతం గురించి అందరూ మాట్లాడుకుంటారు. ఈ సినిమాలో తార తార, కొల్లగొట్టినాదిరో గీతాలు నాకు బాగా నచ్చాయి.

**హరి హర వీరమల్లు సినిమా ఎలా ఉండబోతుంది?**

మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఓ కల్పిత పాత్రను తీసుకొని ఈ కథ రాశారు. పవన్ కళ్యాణ్ గారు రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారు. ఓ రకంగా ఇండియానా జోన్స్ సినిమాకి ఇండియన్ వెర్షన్ లాగా ఈ సినిమా ఉంటుందని చెప్పవచ్చు. పవన్ కళ్యాణ్ గారితో సహా టీం అందరం ఎంతో కష్టపడి పనిచేశాం. అందరం కలిసి ఓ మంచి సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఈ చిత్రానికి ప్రేక్షకులు ఘన విజయాన్ని అందిస్తారని నమ్మకం ఉంది.



# ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ విడుదల

ఈ ఆగస్టు 8 న తెలుగు సినీ ప్రియులకు 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ విందుభోజనం రెడీ అవుతోంది. ఈ సినిమా చూసిన వాళ్లకు ఓ మంచి విందు భోజనం ఆరగించిన ఫీల్ కలగబోతుందని చెబుతోంది చిత్ర టీమ్. తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్



పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమౌతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది.దర్శకుడు మాట్లాడుతూ" ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది. సినిమా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మీ హృదయాలను హత్తుకునే ఎమోషన్‌ను ఇస్తుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే సంతృప్తిని పొందుతారు' అన్నారు. ఆగస్టు 8న అత్యధిక థియేటర్స్‌తో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామని నిర్మాత తెలిపారు.
ప్రవీణ్, వైవా హర్ష, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్థస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు, నిర్మాతలు: లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO: APTEL/2012/46756